# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 44, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం - 13- జూన్ - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa,



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## ఇది మాటల్లో చెప్పలేని హృదయ విదారక ఘటన: ప్రధాని మోదీ



రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దిగ్భ్రాంతి

ఇది హృదయ విదారక ఘటన

ఈ కష్ట సమయంలో వారికి దేశం అండగా నిలుస్తుంది

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం: ప్రతి ప్రాణం విలువైనదేనన్న రాహుల్ గాంధీ



అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై రాహుల్ గాంధీ తీవ్ర విచారం

ఇది హృదయ విదారక ఘటనగా అభివర్ణన

ప్రయాణికులు, సిబ్బంది కుటుంబాల బాధ వర్ణనాతీతమన్న రాహుల్

తక్షణ సహాయక చర్యలు అత్యవసరమని ప్రభుత్వానికి సూచన

ప్రతి క్షణం కీలకమని ఉద్ఘాటన



## కాంగ్రెస్ చెప్పిన 'మార్పు' ఇదేనా?

- గ్రామ పంచాయతీలకు 16 నెలలుగా నిధులు అందడం లేదన్న హరీశ్ రావు
- నిధుల కేటాయింపుల్లో ప్రభుత్వం విఫలమయిందని మండిపాటు
- బీఆర్ఎస్ ప్రభుత్వం క్రమం తప్పకుండా నిధులు విడుదల చేసిందని వ్యాఖ్య

# 67 లక్షల మందికి రూ.10,091కోట్లు

ఏపీలో 'తల్లికి వందనం' పథకం ప్రారంభం

సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ప్రభుత్వం కీలక నిర్ణయం

కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకున్నా అందరికీ వర్తింపు!



అమరావతి: ఎన్డీయే కూటమికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. కూటమి పాలనకు నేటితో ఏడాది పూర్తయిన సందర్భంగా ఉండవల్లిలోని నివాసంలో మంత్రి లోకేశ్‌తో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ 'తల్లికి వందనం' అమలు చేస్తున్నామని చెప్పారు. "సంపద సృష్టిస్తాం.. ఆదాయాన్ని పెంచుతామని ముందే చెప్పాం. పెంచిన ఆదాయాన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నాం. 'తల్లికి వందనం' పథకం 67 లక్షల మంది విద్యార్థులకు వర్తింపజేస్తున్నాం. దీనికోసం రూ.10,091 కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఇందులో రూ.1,346 కోట్లు పాఠశాలల అభివృద్ధికి వెళ్తుంది. గతంలో 'అమ్మఒడి'కి ఉన్న మార్గదర్శకాలే కొనసాగిస్తున్నాం. అయితే అప్పట్లో ఒకరికి మాత్రమే ఇస్తే.. ఇప్పుడు ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ 'తల్లికి వందనం' ఇస్తున్నాం.

గత ప్రభుత్వం 42,61,965 మందికి ఇస్తే.. మేం 67,27,164 మందికి వర్తింపజేశాం. అప్పటితో పోలిస్తే అదనంగా 24,65,199 మందికి ఇస్తున్నాం. అప్పుడు రూ.5,540 కోట్లు కేటాయిస్తే.. ఇప్పుడు రూ.8,745 కోట్లు ఖర్చు చేస్తున్నాం. రూ.3,205 కోట్లు అదనంగా ఇస్తున్నాం. తల్లి లేకపోతే తండ్రి లేదా సంరక్షకుడి ఖాతాలో జమచేస్తాం. అనాథలకు మిగతా..2లో



## కేటీఆర్, కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ ఫిర్యాదు

సీఎం రేవంత్ పై అనుచిత వ్యాఖ్యాలు చేశారంటూ బల్మూరి వెంకట్ ఫిర్యాదు


కేటీఆర్, కౌశిక్ రెడ్డిలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

సీఎం, ప్రభుత్వ ప్రతిష్ఠ దెబ్బతీస్తున్నారని మండిపాటు



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని లక్ష్యంగా చేసుకుని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని, అభ్యంతరకర పోస్టులు పెట్టారని ఆరోపిస్తూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు ఆయన సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏర్పాటు చేసిన జ్యుడీషియల్ కమిషన్ ఎదుట బీఆర్ఎస్ మిగతా..2లో

# అందుకే తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడుతున్నారు



కాళేశ్వరం నిబంధనల ప్రకారమే జరిగిందన్న ఈటల.. దాన్నే సమర్థించిన కిషన్‌రెడ్డి

- మోదీ, అమిత్‌షా మాటలకు భిన్నమైన ఈ ధోరణి దేనికి సంకేతం?
- ఆ ప్రాజెక్టుపై రెండుమూడు రోజుల్లో అన్ని విషయాలూ చెబుతా
- అధిష్ఠానంతో చర్చ మంత్రివర్గ శాఖలపై కాదు.. కర్ణాటకలో కులగణనపైనే..
- కేసీఆర్ కుటుంబానికి కాంగ్రెస్‌లోకి ప్రవేశం లేదు
- దిల్లీలో విలేకర్లతో ఇష్టాగోష్ఠిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: కేసీఆర్, కేటీఆర్, కిషన్‌రెడ్డిల ఆలోచన ఒకటే తీరుగా ఉందని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రాజెక్టులను వారు అడ్డుకుంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం విషయంలో విచారణ కమిషన్ ఎదుట ఈటల ఇచ్చిన వాంగ్మూలం.. కేసీఆర్ వాదనలకు అనుగుణంగానే ఉందని, దాన్నే కిషన్‌రెడ్డి కూడా సమర్థించడంలో ఆంతర్యమేమిటని సీఎం ప్రశ్నించారు. తాను ఉన్నంతవరకు.. కేసీఆర్ కుటుంబంలో ఎవరినీ కాంగ్రెస్‌లోకి రానివ్వబోనని స్పష్టం చేశారు. దిల్లీకొచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి.. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో మాట్లాడిన అనంతరం హైదరాబాద్‌కు పయనమయ్యే ముందు బుధవారం మధ్యాహ్నం తన అధికార నివాసంలో విలేకర్లతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. దిల్లీలో పార్టీ పెద్దలతో గత రెండు రోజులుగా జరిగిన చర్చలు తెలంగాణలో మంత్రుల శాఖల కేటాయింపుపై కాదని, కర్ణాటకలో కులగణన అంశంపై మాత్రమేనని సీఎం స్పష్టం చేశారు. తెలంగాణ కులగణన నమూనాను కర్ణాటకలోనూ అమలు చేయాలని నిర్ణయించిన అధిష్ఠానం.. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లతో పాటు తనను పిలిపించి చర్చించిందన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో కొత్తగా చేరిన వారికి తన వద్ద ఉన్న శాఖలను కేటాయిస్తున్నట్లు చెప్పారు. పాత మంత్రులెవరైనా పనిభారం పెరిగిన కారణంగా తమ శాఖలను మార్చమని కోరితే తప్ప వాటి జోలికి పోమన్నారు. ఇంతవరకూ మిగతా..2లో

## బాధ్యత లేకుండా వేలమందిని వెంటేసుకుని వెళ్లి పొదిలిలో హంగామా చేశారు: సీఎం చంద్రబాబు

కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై సీఎం చంద్రబాబు మీడియా సమావేశం

వైసీపీ కుట్రలతో రాష్ట్రాన్ని అతలాకుతలం చేయాలని చూస్తోందని ఆరోపణ

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం

అమరావతిపై వ్యాఖ్యలు, పొదిలి ఘటనలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సీఎం



అమరావతి: ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం నాడు ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా భద్రత, శాంతిభద్రతలకు ఎవరు విఘాతం కలిగించినా చూస్తూ ఊరుకునేది లేదని తీవ్రంగా హెచ్చరించారు.విమిగతా..2లో



## ఈ ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కుతుంది: ఈటల రాజేందర్

మోదీ పాలనలో దేశం గర్వించేలా అభివృద్ధి జరిగిందన్న ఈటల




## కూలిన విమానంలో బ్రిటన్ జాతీయులు... దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్

- అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం
- లండన్ వెళుతున్న విమానం కుప్పకూలిన వైనం
- విమానంలో 242 మంది ప్రయాణికులు...
- వారిలో 53 మంది బ్రిటన్ జాతీయులు సలిపోవడంపై యూకే ప్రధాని కీర్ స్టార్మర్ స్పందన
- ఘటన దృశ్యాలు తీవ్ర ఆవేదన కలిగించాయన్న స్టార్మర్

పరిస్థితిని నిరంతరం

# ఫాంహౌస్ కు వెళ్లినా పట్టించుకోలేదు..



## కవితపై కేసీఆర్ ఆగ్రహం

తండ్రి కేసీఆర్‌తో ఎమ్మెల్సీ కవిత భేటీ యత్నం

భర్తతో కలిసి ఎర్రవల్లి ఫాంహౌస్ కు వెళ్లిన ఎమ్మెల్సీ కవిత

కాళేశ్వరం విచారణకు వెళ్తూ కుమార్తెను పట్టించుకోని కేసీఆర్

## విమాన ప్రమాద ఘటనపై మోదీ కీలక ఆదేశాలు.. ఘటనా స్థలికి అమిత్ షా!

- ప్రమాద సమయంలో విమానంలో మొత్తం 242 మంది ప్రయాణికులు
- ఎయిర్ ఇండియాకు చెందిన విమానం కుప్పకూలింది
- టేకాఫ్ అయిన నిమిషాల్లోనే విమానం కూలింది
- పౌరవిమానయాన శాఖా మంత్రికి కీలక ఆదేశాలు
- విమానం కూలిన ఘటనపై హోంమంత్రి అమిత్‌షా తీవ్ర దిగ్భ్రాంతి



ఢిల్లీ: గుజరాత్ రాజధాని అహ్మదాబాద్ లోని మేఘాని నగర్ ప్రాంతంలో ఎయిర్ ఇండియాకు చెందిన విమానం కుప్పకూలింది. టేకాఫ్ అయిన నిమిషాల్లోనే విమానం కూలింది. ప్రమాద సమయంలో విమానంలో మొత్తం 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నట్లు సమాచారం. ఈప్రమాదం మిగతా..2లో



## అహ్మదాబాద్ విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికరం

- లండన్ వెళుతున్న విమానం కూలిపోవడం ఊహించలేమని పవన్ కల్యాణ్ వ్యాఖ్య
- 242 మందితో వెళుతున్న విమానం టేకాఫ్ అయ్యాక ప్రమాదం
- వైద్య కళాశాల వసతి భవనాలపై కూలడం మహా విషాదమన్న పవన్




## జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం

కూటమి ఏడాది పాలనపై వైఎస్సార్‌సీపీ బుక్ రిలీజ్

కూటమి ఏడాది పాలనంతా విధ్వంసమే

కూటమి ప్రభుత్వం ఒక్క హామీని కూడా అమలు చేయలేదు.

## ఇది మాటల్లో చెప్పలేని హృదయ విదారక ఘటన

ఢిల్లీ: అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు విమాన ప్రమాదం జరిగిన వెంటనే హోంమంత్రి అమిత్ షా మాట్లాడిన ప్రధాని మోదీ.. ఈ ఘటన తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు. ఇది మాటల్లో చెప్పలేని హృదయ విదారకర ఘటన అని మోదీ ట్వీట్ చేశారు. తాను ఎప్పటికప్పుడు పరిస్థితిన సమీక్షిస్తున్నానని,. బాధితులకు సహాయం చేస్తున్న మంత్రులు, అధికారులతో మాట్లాడుతున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దిగ్భ్రాంతి

విమాన ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విమాన ప్రమాద ఘటన తీవ్రంగా బాధించిందన్నారు. ఇది హృదయ విదారక ఘటన అని పేర్కొన్న ఆమె.. బాధితులు కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కష్ట సమయంలో వారికి దేశం అండగా నిలుస్తుందన్నారు. కాగా, గురువారం(జూన్ 12) అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలింది. టేకాఫ్ అయిన కాసేపటికే విమానం కూలిపోయింది. ఈ ఘటనలో 100 మందిపైగా దుర్మరణం చెందినట్లు తెలుస్తోంది. క్షతగాత్రులను స్థానిక సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విమానంలో 242 మంది ప్రయాణికులున్నారు. ఇందులో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్ దేశస్థులు ఉన్నారు. ఏడుగురు పోర్చుగీస్‌కు చెందిన వారు ఉండగా, ఒక కెనడా దేశస్థుడు ఉన్నారు. విమానంలో 217 మంది పెద్దలు, 11 మంది చిన్నారులు, ఇద్దరు పసిపిల్లలు ఉన్నారు. విమాన ప్రమాద ఘటన తర్వాత పలు మృతదేహాలను ఆసుపత్రికి తరలించారు. :

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం
## ప్రతి ప్రాణం విలువైనదేనన్న రాహుల్ గాంధీ

ఢిల్లీ: అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఈ దుర్ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. "ఈ ప్రమాదం హృదయవిదారకమైనది. ప్రయాణికులు, విమాన సిబ్బంది కుటుంబాలు అనుభవిస్తున్న బాధ, ఆందోళన ఊహకు అందనివి. ఈ అత్యంత క్లిష్ట సమయంలో వారందరికీ నా ఆలోచనలు తోడుగా ఉంటాయి" అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే స్పందించి, సహాయక చర్యలను ముమ్మరంగా చేపట్టడం అత్యంత కీలకమని రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు. "ప్రతి ప్రాణం విలువైనదే, ప్రతి సెకను కీలకమైనది. కాబట్టి, అత్యవసర సహాయక చర్యలు వెంటనే అందాలి" అని ఆయన స్పష్టం చేశారు. ఈ క్లిష్ట సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు కూడా క్షేత్రస్థాయిలో ఉండి, బాధితులకు తమకు సాధ్యమైనంత సహాయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు రాహుల్ గాంధీ తన అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమాదానికి గురైన వారికి, వారి కుటుంబ సభ్యులకు అండగా నిలవాల్సిన సమయమిదని, మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ స్పందించాలని కోరారు. ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టి, బాధితులను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ చెప్పిన 'మార్పు' ఇదేనా?

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత కొంతకాలంగా పంచాయతీలకు నిధులు అందడం లేదని, దీంతో క్షేత్రస్థాయిలో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆయన ఆరోపించారు. గ్రామ పంచాయతీలకు గత 16 నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు విడుదల కావడం లేదని హరీశ్ రావు విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేశారు. నిధుల కొరత కారణంగా గ్రామ పంచాయతీ ట్రాక్టర్లను నడిపేందుకు కూడా డీజిల్ లేని దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో పంచాయతీ కార్యదర్శులు ట్రాక్టర్ల తాళాలను ఉన్నతాధికారులకు అప్పగించేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం మారితే మార్పు వస్తుందని కాంగ్రెస్ పార్టీ చెప్పిందని, అయితే ఇప్పుడు గ్రామాల్లో కనిపిస్తున్న ఈ దుస్థితేనా ఆ మార్పు? అని హరీశ్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ప్రశ్నించారు. "ఇది మార్పు కాదు, ఏమార్పు" అంటూ ఆయన తన పోస్టులో ఎద్దేవా చేశారు. గ్రామ స్వరాజ్యానికి నిధుల కేటాయింపులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీలకు క్రమం తప్పకుండా నిధులు విడుదల చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో మాత్రం గ్రామాలకు నిధుల కటకట ఏర్పడిందని హరీశ్ రావు ఆరోపించారు. ఈ నిధుల కొరత వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు పూర్తిగా కుంటుపడ్డాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఈ ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కుతుంది

హైదరాబాద్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా సాగిస్తున్న సుపరిపాలన ప్రతి భారత పౌరుడు గర్వపడేలా ఉందని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. శామీర్‌పేట్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈటల మాట్లాడుతూ... 2014కు ముందు దేశ ఆర్థిక పరిస్థితి అత్యంత దయనీయంగా ఉండేదని, దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని ప్రజలు నమ్మి అధికారం అప్పగించారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని ఆయన పేర్కొన్నారు. "సంక్షోభంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను అద్భుతంగా నిలబెట్టి, ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దిన ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కుతుంది. ప్రధాని మోదీ నాయకత్వ పటిమతో ప్రపంచ దేశాలతో భారత్‌కు స్నేహపూర్వక సంబంధాలు మెరుగయ్యాయి" అని తెలిపారు. పాకిస్థాన్ ఉగ్రవాదులు భారత మహిళల బొట్టు తుడిచి, భర్తలను వారి కళ్ల ముందే చంపిన దుశ్చర్యకు మోదీ ప్రభుత్వం 'ఆపరేషన్ సిందూర్' ద్వారా గట్టిగా ప్రతీకారం తీర్చుకుందని ఆయన గుర్తుచేశారు. అనేక ప్రజా సంక్షేమ పథకాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ఈటల వివరించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం పెద్దఎత్తున నిధులు కేటాయిస్తున్నప్పటికీ... రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేంద్రం సహకరించడం లేదని అబద్ధపు ప్రచారం చేయడం దారుణమని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే విజయరామారావు మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడంలో ముందుంటుందని, అయితే వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రచారంలో కొంత వెనుకబడి ఉందని అభిప్రాయపడ్డారు. "గత కాంగ్రెస్ హయాంలో మంత్రులు కుంభకోణాలు, దోపిడీలకు పాల్పడి ఇప్పటికీ జైలు జీవితం గడుపుతున్నారు. కానీ, బీజేపీ ప్రభుత్వం ఎలాంటి అవినీతికి తావులేకుండా పారదర్శక పాలన అందిస్తోంది" అని ఆయన అన్నారు. మోదీ అధికారంలోకి రాకముందు దేశంలో నిరుద్యోగం, ఆర్థిక సమస్యలు తీవ్రంగా ఉండేవని, మహిళా రిజర్వేషన్లు, మహిళా బిల్లు ద్వారా ప్రధాని మోదీ దేశాభివృద్ధిలో మహిళలను భాగస్వాములను చేశారని కొనియాడారు. దేశంలోని మారుమూల గ్రామాలకు సైతం మరుగుదొడ్లు నిర్మించిన ఘనత మోదీకే చెందుతుందని విజయరామారావు పేర్కొన్నారు.

## ఫాంహౌస్ కు వెళ్లినా పట్టించుకోలేదు.. కవితపై కేసీఆర్ ఆగ్రహం



హైదరాబాద్: భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యవహారం కొంతకాలంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో నిన్న ఆమె తన తండ్రి, పార్టీ అధినేత కేసీఆర్‌ను కలిసేందుకు ఎర్రవల్లిలోని ఆయన నివాసానికి వెళ్లడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపింది. అయితే, ఈ భేటీ ఆశించినట్లుగా జరగలేదని సమాచారం. వివరాల్లోకి వెళితే.. ఎమ్మెల్సీ కవిత తన భర్త అనిల్ కుమార్‌తో కలిసి నిన్న ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు చేరుకున్నారు. ఆ సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏర్పాటు చేసిన కమిషన్ విచారణకు హాజరయ్యేందుకు కేసీఆర్ సిద్ధమవుతున్నట్లు తెలిసింది. కవిత అక్కడికి చేరుకున్నప్పటికీ కేసీఆర్ ఆమెతో మాట్లాడలేదని పార్టీ వర్గాల ద్వారా అందిన సమాచారం. ఇదే సమయంలో, అక్కడే ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి చిన్న ప్రమాదం జరిగింది. దీంతో అక్కడ ఉన్న పార్టీ నాయకులంతా హడావుడిగా ఆయన వద్దకు పరుగులు తీశారు. గాయపడిన పల్లాను హుటాహుటిన అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. ఈ పరిణామాల మధ్యే కేసీఆర్ గదిలో నుంచి బయటకు వచ్చి, కూతురు కవితను పలకరించకుండా నేరుగా వాహనంలో ఎక్కి బీఆర్‌కే భవన్‌కు బయలుదేరి వెళ్లారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. పార్టీలో కవిత భవిష్యత్తుపై తీవ్ర ఉత్కంఠ నెలకొన్న తరుణంలో తండ్రి నుంచి ఇలాంటి స్పందన రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికరం



అమరావతి: గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో చోటు చేసుకున్న ఘోర విమాన ప్రమాద ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన అత్యంత విషాదకరమని, ఊహించలేనిదని ఆయన గురువారం ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే, అహ్మదాబాద్ నుంచి 242 మందితో లండన్‌కు బయలుదేరిన విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలిపోయిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విమానం సమీపంలోని వైద్య కళాశాల వసతిగృహ భవనాలపై కూలిపోవడం పెను విషాదానికి దారితీసిందని ఆయన తెలిపారు. ఇటువంటి దురదృష్టకర సంఘటన జరగడం తనను తీవ్రంగా కలచివేసిందని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికరం. 242 మందితో లండన్ బయలుదేరిన విమానం... టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోవడాన్ని ఊహించలేకున్నాం. వైద్య కళాశాల వసతి భవనాలపై కూలడంతో ఇది ఒక మహా విషాదంగా మిగిలింది" అని పేర్కొన్నారు. ఈ కష్ట సమయంలో ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు యావత్ దేశం అండగా నిలవాల్సిన అవసరం ఉందని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# అందుకే తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడుతున్నారు

మొదటి పేజీ తరువాయి



పాత మంత్రులెవరైనా పనిభారం పెరిగిన కారణంగా తమ శాఖలను మార్చమని కోరితే తప్ప వాటి జోలికి పోమన్నారు. ఇంతవరకూ ఏ మంత్రీ ఆ విషయంపై తనను కలవలేదని స్పష్టం చేశారు.

కులసర్వే ఆధారంగానే మంత్రివర్గ విస్తరణ

"ఇదివరకు కర్ణాటక ప్రభుత్వం చేసిన కులగణన తెలంగాణ మాదిరి పక్కా ఫార్మాట్‌లో లేదు. కర్ణాటక ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రికి దాని గురించి వివరించడానికి పార్టీ పెద్దలు నన్ను పిలిచారు. మంగళవారం ఇక్కడి పార్టీ ప్రధాన కార్యాలయంలో మల్లికార్జునఖర్గే, రాహుల్‌గాంధీ, సిద్దరామయ్య, డీకే శివకుమార్‌లతో సుమారు గంటన్నరపాటు దీనిపై మాట్లాడాం. తెలంగాణలో చేపట్టింది కేవలం కుల సర్వే కాదు. కుటుంబాల స్థితిగతులను 360 డిగ్రీల్లో తెలుసుకోవడానికి ప్రయత్నించాం. ఇంటింటికీ తిరిగి 60 రోజుల్లో 96.5% కుటుంబాల వివరాలను ఎన్యుమరేటర్లు సేకరించారు. 3.5% మంది ఆ సర్వేలో పాల్గొనకపోవడంతో వారికి మరోసారి అవకాశం ఇవ్వడానికి టోల్‌ఫ్రీ నంబర్లు, ఆన్‌లైన్ వ్యవస్థ, వార్డులు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు పెట్టి వివరాలు సేకరించే ప్రయత్నం చేశాం. ఈ సర్వేలో వచ్చిన వివరాల ఆధారంగానే మంత్రివర్గ విస్తరణ చేపట్టి ఎస్సీ, బీసీలకు ప్రాతినిధ్యం కల్పించాం. కులగణన ఆధారంగా ప్రభుత్వపరమైన చర్యల గురించి మదింపు చేయడానికి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిపుణుల కమిటీ ఏర్పాటు చేశాం. ఆ కమిటీ సిఫార్సుల ప్రకారం ముందడుగు వేస్తాం.

శాఖల గురించి పార్టీ పెద్దలతో చర్చిస్తే తప్పేముంది?

తాను పార్టీ పెద్దలతో మంత్రి పదవుల గురించి మాట్లాడేందుకు వచ్చి ఉంటే రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి, పీసీసీ అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి కూడా ఉండేవారు. దానిపై చర్చలేదు కాబట్టే వారెవరూ రాలేదు. మంత్రి పదవుల కేటాయింపు అంశం ముఖ్యమంత్రి అధికార పరిధిలోనిదన్నది వాస్తవమే. ఇక్కడ నడుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం తప్ప రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కాదు. అందువల్ల శాఖల కేటాయింపు గురించి పార్టీ పెద్దలతో చర్చించడంలో తప్పు లేదు. భాజపా పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు దిల్లీ పెద్దలతో మాట్లాడకుండానే మంత్రివర్గ విస్తరణలు చేపడుతున్నారా? దిల్లీలో ఉన్న మీడియా ప్రతినిధులు మీ ప్రధాన కార్యాలయం ఉన్న హైదరాబాద్‌కు వార్తలు పంపుతున్నట్లుగానే నేను మా పార్టీ ప్రధాన కార్యాలయం ఉన్న దిల్లీకొచ్చి మాట్లాడుతున్నా. రాష్ట్రంలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల కోసం కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులతో మాట్లాడేందుకు నేను 500 సార్లయినా ఇక్కడికొస్తా. నా గురించి అవాకులు చవాకులు మాట్లాడుతున్న భారాస నాయకులు ఉదయం లేచిన దగ్గరి నుంచి ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు ఎందుకు వెళ్తున్నారు? మంత్రుల శాఖల కేటాయింపులో కాస్త ఆలస్యమైతేనే కొందరు పనిలేని నాయకులు ఏవేవో మాట్లాడుతున్నారు. కేసీఆర్ హయాంలో ఆరునెలలపాటు మంత్రివర్గమే ఏర్పాటు కాలేదన్న విషయం వాళ్లకు గుర్తులేదా?.

# 67 లక్షల మందికి రూ.10,091కోట్లు

మొదటి పేజీ తరువాయి



తల్లి లేకపోతే తండ్రి లేదా సంరక్షకుడి ఖాతాలో జమచేస్తాం. అనాథలకు జిల్లా కలెక్టర్ నిర్ధరించిన ప్రకారం వారి ఖాతాల్లో వేస్తాం. తల్లికి వందనం జాబితాలను గ్రామ,వార్డు సచివాలయాల్లో అందుబాటులో ఉంచుతాం. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే సరిదిద్ది సహాయం అందిస్తాం. దానికోసం జూన్ 26 వరకు ఫిర్యాదులు స్వీకరించి 30న తుది జాబితాను ప్రకటిస్తాం" అని చంద్రబాబు తెలిపారు.

'తల్లికి వందనం' పథకానికి అర్హతలు ఇవే:

దరఖాస్తు చేసుకునేవారు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన శాశ్వత నివాసి అయి ఉండాలి. వారి కుటుంబ ఆదాయం ప్రభుత్వం నిర్దేశించిన పరిమితులకు లోబడి ఉండాలి. గ్రామాల్లో నెలకు రూ.10,000... పట్టణ ప్రాంతాల్లో నెలకు రూ.12,000 మించకూడదు. ఇప్పటివరకు ప్రభుత్వ డేటాబేస్‌లలో నమోదు కాని తల్లులు, పిల్లలు వెంటనే తమ వివరాలను నమోదు చేసుకోవాలి. తల్లులు తమ బ్యాంకు ఖాతాకు తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తిచేసి ఉండాలి. బ్యాంకు ఖాతా యాక్టివ్‌గా ఉండటంతో పాటు, ఎన్‌పీసీఐ తో అనుసంధానం చేసి ఉండాలి. ఒకటో తరగతి నుంచి పన్నెండో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ పథకానికి అర్హులు. కుటుంబానికి మూడు ఎకరాల లోపు మాగాణి భూమి లేదా పది ఎకరాల లోపు మెట్ట భూమి, లేదా రెండూ కలిపి పది ఎకరాల లోపు భూమి ఉండాలి. విద్యార్థులకు కనీసం 75 శాతం హాజరు తప్పనిసరి.

దరఖాస్తుకు అవసరమైన పత్రాలు:

1. తల్లి మరియు పిల్లల ఆధార్ కార్డులు, 2. నివాస ధృవీకరణ పత్రం (రేషన్ కార్డు లేదా ఓటరు గుర్తింపు కార్డు), 3. ఆదాయ ధృవీకరణ పత్రం, 4. పిల్లల జనన ధృవీకరణ పత్రం, 5. తల్లి బ్యాంకు ఖాతా వివరాలు (పాస్‌బుక్ మొదటి పేజీ లేదా రద్దు చేసిన చెక్కు), 6. విద్యార్థికి సంబంధించిన స్టడీ సర్టిఫికెట్

దరఖాస్తు విధానం:

తల్లికి వందనం పథకానికి ఆఫ్‌లైన్ పద్ధతిలో దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హులైన తల్లులు తమ గ్రామ లేదా వార్డు సచివాలయాలను సంప్రదించి, అక్కడ అందుబాటులో ఉంచిన దరఖాస్తు ఫారమ్‌ను పూర్తిచేసి, అవసరమైన పత్రాలను జతచేసి సమర్పించాలి. దరఖాస్తులు స్వీకరించిన అనంతరం, అధికారులు వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, ధృవీకరణ ప్రక్రియను పూర్తి చేస్తారు. అర్హత పొందిన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా ఆర్థిక సహాయం జమ చేయబడుతుంది.

## కేటీఆర్, కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ ఫిర్యాదు

మొదటి పేజీ తరువాయి



కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏర్పాటు చేసిన జ్యుడీషియల్ కమిషన్ ఎదుట బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కేటీఆర్... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని బల్మూరి వెంకట్ పోలీసులకు ఇచ్చిన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అదేవిధంగా, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి కూడా సామాజిక మాధ్యమాల్లో సీఎం రేవంత్‌రెడ్డిని, ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా అభ్యంతరకరమైన పోస్టులు పెట్టారని ఆయన ఆరోపించారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఒక నాయకుడిని కించపరచడమే కాకుండా, రాజకీయాల్లో సున్నితమైన వాతావరణానికి విఘాతం కలిగిస్తాయని బల్మూరి వెంకట్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగానే ముఖ్యమంత్రి పరువుకు నష్టం కలిగించేలా ఈ పోస్టులు, వ్యాఖ్యలు ఉన్నాయని ఆయన తన ఫిర్యాదులో తెలిపారు. ఈ నేపథ్యంలో, కేటీఆర్, పాడి కౌశిక్‌రెడ్డిలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బల్మూరి వెంకట్ పోలీసులను కోరారు. వారి వ్యాఖ్యలు, పోస్టులు సమాజంలో తప్పుడు సంకేతాలను పంపుతాయని, బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నవారు ఇలా వ్యవహరించడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఫిర్యాదుపై సైబర్ క్రైమ్ పోలీసులు తదుపరి చర్యలు తీసుకోనున్నారు.

## విమాన ప్రమాద ఘటనపై మోదీ కీలక ఆదేశాలు.. ఘటనా స్థలికి అమిత్ షా!

మొదటి పేజీ తరువాయి



మొత్తం 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నట్లు సమాచారం. ఈప్రమాదం సృష్టించిన బీభత్సంలో దాదాపు అందరూ మృతి చెందినట్టు సమాచారం. ప్రమాద సమాచారం అందుకున్న అధికారులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

విమానం కూలిన ఘటనపై ప్రధాని తీవ్ర దిగ్భ్రాంతి.. రామ్మోహన్ నాయుడితో ఆరా

అహ్మదాబాద్‌లో విమానం కూలిన ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రమాద ఘటన పైన పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తో మాట్లాడి ఆరా తీశారు. రక్షణ, సహాయ కార్యకలాపాలు పర్యవేక్షించడానికి రామ్మోహన్ నాయుడు స్వయంగా అహ్మదాబాద్ వెళుతున్నట్టు ప్రధానమంత్రికి సమాచారం అందింది.

పౌరవిమానయాన శాఖా మంత్రికి కీలక ఆదేశాలు

పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడుతో మాట్లాడి అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాద ఘటనను సమీక్షించిన ప్రధాని. అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని, పరిస్థితిపై క్రమం తప్పకుండా సమాచారం అందించాలని ప్రధానమంత్రి మంత్రిని ఆదేశించారు.అహ్మదాబాద్‌లో విమానం కూలిన నేపథ్యంలో పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు అక్కడ సహాయక కార్యక్రమాలలో పాల్గొనడానికి వెళ్లారు. ఈ ఘటనపై డీజీసీఏ, ఎయిరిండియా, ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో కేంద్రమంత్రి సంప్రదింపులు జరుపుతున్నారు.

విమానం కూలిన ఘటనపై హోంమంత్రి అమిత్‌షా తీవ్ర దిగ్భ్రాంతి

విమానం కుప్పకూలిన ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితి తెలుసుకొన్నారు.అహ్మదాబాద్ విమానాశ్రయం కార్యకలాపాలు తాత్కాలికంగా నిలిపివేశారు. విమాన ప్రమాదం నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నట్లు ఎయిర్‌పోర్టు అధికారులు వెల్లడించారు.


అమిత్ షా తో మాట్లాడిన ప్రధాని మోదీ

అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంపై ఎయిర్ ఇండియా చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ విచారం వ్యక్తం చేశారు. ఈ సమయంలో బాధితులకు, వారి కుటుంబాలకు మద్దతు ఇవ్వడంపైనే ప్రధాన దృష్టి ఉందని అన్నారు. సమాచారం కోరుకునే కుటుంబాల కోసం అత్యవసర కేంద్రం ప్రారంభించామని తెలిపారు. అమిత్ షా తో మాట్లాడిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ విమాన విమాన ప్రమాదం తర్వాత బాధితులకు సాధ్యమైనంత సహాయం అందేలా చూడాలన్నారు.

మోదీ ఆదేశాలతో ఘటనా స్థలికి అమిత్ షా

తక్షణ సహాయం అందించాలని ప్రధాని మోదీ అమిత్ షా ను ఆదేశించారు. మరోవైపు ప్రధాని మోదీ ఆదేశాలతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సైతం ఘటనా స్థలంలో సహాయక చర్యలను ముమ్మరం చేయాలని స్థానిక అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. తానే స్వయంగా వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించనున్నారు. ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందించే ఏర్పాట్లు చేయాలని గుజరాత్ ప్రభుత్వానికి ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఇక ఘటనా స్థలంలో వీలైనన్ని అంబులెన్స్ లను కూడా అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు.

## కూలిన విమానంలో బ్రిటన్ జాతీయులు... దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్



ఢిల్లీ: లండన్ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం అహ్మదాబాద్ నగరంలో కూలిపోయిన ఘటనపై బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దురదృష్టకర సంఘటన గురించి తనకు ఎప్పటికప్పుడు సమాచారం అందుతోందని ఆయన తెలిపారు. ప్రమాదంలో చిక్కుకున్న వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. టేకాఫ్ తీసుకున్న కొన్ని క్షణాలకే ఈ విమానం కుప్పకూలింది. ఇందులో 242 మంది ఉండగా, వారిలో 53 మంది బ్రిటన్ పౌరులే. ఈ ఘటనపై కీర్ స్టార్మర్ 'ఎక్స్' ద్వారా స్పందించారు. "భారతదేశంలోని అహ్మదాబాద్ నగరంలో, లండన్ బయల్దేరిన విమానం కూలిపోయిన దృశ్యాలు హృదయ విదారకంగా ఉన్నాయి. ఆ విమానంలో అనేక మంది బ్రిటిష్ జాతీయులు కూడా ఉన్నారు. అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు నాకు వివరిస్తున్నారు. ఈ తీవ్ర మనోవేదన కలిగించే సమయంలో ప్రయాణికులు మరియు వారి కుటుంబ సభ్యులకు నా ప్రార్థనలు అండగా ఉంటాయి" అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. కాగా, ఈ ప్రమాదానికి గల కారణాలు, బాధితుల వివరాలు వంటి అంశాలపై ఇంకా పూర్తి స్పష్టత రావాల్సి ఉంది.

## జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం

తాడేపల్లి: ఏపీలో కూటమి ప్రభుత్వ ఏడాది విధ్వంస పాలనపై వైఎస్సార్‌సీపీ బుక్ రిలీజ్ చేసింది. జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం పేరుతో పుస్తకాన్ని పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు అంబటి రాంబాబు, విడదల రజని, మల్లాది విష్ణు, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, వరుదు కళ్యాణి, జూపూడి ప్రభాకరరావు, ఎమ్మెల్యే చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కూటమి ఏడాది పాలనంతా విధ్వంసమే. కూటమి ప్రభుత్వం ఒక్క హామీని కూడా అమలు చేయలేదు. రెడ్‌బుక్ రాజ్యాంగాన్నే అమలు చేశారు. దీనికి వాస్తవాలు, ఆధారాలతో వైఎస్సార్‌సీపీ పుస్తకాన్ని తెచ్చాం. ఐదు కోట్ల మంది ప్రజలకు చంద్రబాబు ఎలా వెన్నుపోటు పొడిచారో వివరించాం. ఆధారాలతో సహా అన్నీ ఈ పుస్తకంలో ఉన్నాయి. జగన్ పాలన రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్తులాంటిది. కానీ, ఈ ఏడాది చంద్రబాబు పాలన అంతా చీకటిమయమే. చంద్రబాబు దుష్టపాలన మొత్తం బుక్ వేస్తే కనీసం 5వేల పేజీలు అవుతుంది. చంద్రబాబు దుష్ట పాలనకు ముకుతాడు వేయాలి. ఇంకా నాలుగేళ్లు ఉంది కదా అని ఆలోచించ కూడదు. ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయటం లేదని గట్టిగా ప్రశ్నించాలి. ఈ పుస్తకాన్ని అందరూ చదవాలి' అని కోరారు.

## బాధ్యత లేకుండా వేలమందిని వెంటేసుకుని వెళ్లి పొదిలిలో హంగామా చేశారు: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి



రాష్ట్రంలో ప్రజా భద్రత, శాంతిభద్రతలకు ఎవరు విఘాతం కలిగించినా చూస్తూ ఊరుకునేది లేదని తీవ్రంగా హెచ్చరించారు. వైసీపీ హయాంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందే కాకుండా, ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకు కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. "ఇప్పటివరకూ నా మంచితనం మాత్రమే చూశారు. ఇకపై ఉపేక్షించేది లేదు" అంటూ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. "సమస్యలను అధిగమించడానికి మేము ప్రయత్నిస్తుంటే, రాక్షసుల మాదిరిగా రాష్ట్రాన్ని అతలాకుతలం చేయాలని, శాంతిభద్రతల సమస్యలు సృష్టించి ప్రజలను ఇబ్బందులకు గురిచేయాలని రకరకాల విన్యాసాలు చేస్తున్నారు" అని చంద్రబాబు అన్నారు. నేరాలు, ఘోరాలు చేసే వారికి కొందరు అండగా నిలుస్తున్నారని, అలాంటి వారికి ప్రజలు ఎందుకు మద్దతివ్వాలని ఆయన ప్రశ్నించారు. అమరావతిపై వైసీపీ నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, "దేవతల రాజధాని అమరావతిని వేశ్యల నగరమా? ఎంత అహంకారం ఉంటే ఇలాంటి మాటలు మాట్లాడతారు?" అని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే పొదిలిలో గొడవలు సృష్టించారని, అక్కడ మహిళలపై రాళ్లదాడి చేశారని ఆరోపించారు. తెనాలిలో గంజాయి బ్యాచ్‌ను పరామర్శించడంపైనా ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "బాధ్యత లేకుండా వేల మందిని వెంటేసుకుని పొదిలి వెళ్లి హంగామా చేశారు. గూండాలను తీసుకెళ్లి మహిళలపై దాడి చేసి రౌడీయిజం చేస్తారా? ప్రజలు మిమ్మల్ని 11 సీట్లకే పరిమితం చేసినా మీకు ఇంకా బుద్ధి రాలేదా?" అని జగన్ ను నిలదీశారు. పొగాకు రైతులకు తమ ప్రభుత్వం క్వింటాకు రూ.12 వేల ధర కల్పిస్తోందని చంద్రబాబు తెలిపారు. అయితే, బాధ్యత లేకుండా వేలాది మందిని వెంటేసుకుని పొదిలి వెళ్లి హంగామా చేశారని విమర్శించారు. "శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకోను. ప్రజల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. రౌడీయిజం చేసి పెత్తనం చెలాయించాలనుకుంటే అలాంటి ఆటలు సాగనివ్వను" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక



## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్



వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 12జనం రిపోర్టర్:ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దామని వనపర్తి జిల్లా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ గురువారం జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పాఠశాల పునరాణం అనే పద్యంలో ఆయన పాల్గొన్నారు. ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శుభం జరగాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చదివించాలని, కార్పొరేట్ పేరిట అదిక డబ్బులు వసూలు చేయాలని వస్తున్న ప్రైవేట్ స్కూళ్లను తరిమివేయాలని తల్లిదండ్రులను, విద్యార్థులను కోరిన అఖిలపక్ష ఐక్యవేదిక. పాఠశాలలు ప్రారంభోత్సవ దినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలను సందర్శించిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు. నూతనంగా జాయిన్ అవుతున్న విద్యార్థులను, వారి తల్లిదండ్రులను పూలు ఇస్తూ అభినందించిన ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో మొదటి ప్రాధాన్యతగా జాయిన్ చేయాలని ఆ తర్వాత వనపర్తి లోని ప్రైవేట్ పాఠశాలల్లో మాత్రమే చేయాలని, అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్న కార్పొరేట్ పేరుతో వస్తున్న మోసపూరిత పాఠశాలలను, కళాశాలలను పారద్రోలాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గురు రాజ్, అధ్యాపకులు, ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, వెంకటేశ్వర్లు, గౌనికాడి యాదయ్య బొడ్డుపల్లి సతీష్, రాజనగరం రామస్వామి, శ్రీధర్ గౌడ్, శివకుమార్, కృష్ణయ్య, నాగరాజు, శ్రీను , రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కూలిన కాజ్ వే. తక్షణం మరమ్మత్తులు చేపట్టండి మాజీ జడ్పీటీసీ కోసూరి బుజ్జిచిన్నాలమ్మ



రాజవొమ్మంగి, జూన్ 12 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల వరిధి లోని 2014-19లో మారేడుబాక పంచాయతీ ఉర్లాకులపాడు నుండి జి. శరభవరం పోవు రోడ్డుకు తారు రోడ్డు వేయడం జరిగిందని తెలుగుదేశం పార్టీ మాజీ జెడ్పీటీసీ కోసూరి బుజ్జి చిన్నాలమ్మ తెలిపారు ఆ తారు రోడ్ లో ఉర్లాకులపాడు సమీపాన పారుతున్న కాలువపై తూరలు వేసి కాజ్ వే నిర్మించడం జరిగిందని,భారీ వర్షాలు కారణంగా కాలువ ఉధృతి ఎక్కువగా ఉంటుందని నాడు తూరలు కాకుండా స్లాబ్ వంతెన నిర్మించాలని నేను అభ్యంతరం తెలపడం జరిగిందని ఎస్టిమేట్ శాంక్షన్ లో తూరలు మాత్రమే ఉన్నాయని అధికార్లు, కాంట్రాక్టర్లు తెలపడంతో తూరలతో కాజ్ వే నిర్మించారని 2020లో వరద ఉధృతికి తూరలు వద్ద ప్రక్క మట్టి కొట్టుకుపోవడం ప్రారంభించిందని అప్పటి నుండి ఇంజనీరింగ్, మండల అధికార్లకు బరువు వాహనాలు వెళితే కూలిపోతుందని పలు మార్లు అధికార్లకు చెప్పిన సమస్య పరిష్కరించలేదని లేకుంటే ఆ దారి వెంట వెళ్ళే గిరిజనులు ఇబ్బంది పడతామని చెప్పడం జరిగిందని,అధికారులు పట్టించుకోలేదని, బుధవారం జి.శరభవరం లో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి మెటల్ మరియు ఇసుక లారీలు రావడంతో బరువుకు కాజ్ వే కూలిపోయిందని వెంటనే మరమ్మతులు చేపట్టకపోతే రాబోయే వర్షాకాలంలో వాగు ఉధృతికి పాక్షికంగా మిగిలిన కాజ్ వే కూడా పూర్తిగా కూలిపోయి గిరిజన గ్రామాలైన కోసూరివారివీధి, మేలినవారివీధి, జి. శరభవరం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతాయని మాజీ జడ్పీటీసీ కోసూరి బుజ్జిచిన్నాలమ్మ ఆవేదన వ్యక్తం చేశారు అధికారులు యుద్ధప్రాతిపదికన కాజల్ వే పనులు చేపట్టి మరమ్మతులు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు కోసూరి మల్లిరెడ్డి, దోమాదుల వీరబాబు, కోసూరి వీరబాబు, మంగా వీరబాబు, కోసూరి లోవవీరవెంకటరెడ్డి, కోసూరి వీరబాబు, కాకూరి మంగారావు తదితరులు ఉన్నారు

## పల్లా సింహాచలం చిత్రపటానికి



### పూల మాల వేసి శ్రద్ధాంజలి గటించిన ఆంధ్ర ప్రదేశ్ మీడియా ఫెడరేషన్

విశాఖపట్నం, జనం రిపోర్టర్: జూన్ 11 మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం ఇటీవల కాలం లో, కాలం చెల్లించిన కారణం గా, ఆంధ్ర ప్రదేశ్ మీడియా ఫెడరేషన టీం అంతా, ఆయన చిత్రపటానికి, పూల మాల వేసి, శ్రద్ధాంజలి ఘటిం జరిగింది, అనంతరం ఆయన కుమారుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,గాజువాక పల్లా శ్రీనివాస్ ను పరా మర్శించటం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ యం. లత , విశాఖ జిల్లా ప్రెసిడెంట్ కిరణ్ , వైస్ ప్రెసిడెంట్ అప్పలరాజు, ప్రెసిడెంట్ వరలక్ష్మి, సెక్రటరీ అనుపమ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ మీనా, ఆర్డినేటర్ శారా తదితరులు పాల్గొన్నారు.

## పినపల్లి హైస్కూల్లో పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గుండాల ఎంపీటీసీ




ఎట్టపాక జనం రిపోర్టర్:గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట్రామిరెడ్డి ఎటపాక మండలం గుండాల కాలనీలోని పినపల్లి హైస్కూల్లో 2025 - 2026 నూతన విద్యా సంవత్సరం గాను జూన్ 12వ తేదీన పిల్లలకు స్కూల్ రీ ఓపెనింగ్ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పిల్లలకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర ద్వారా పుస్తకాలను ఈరోజు గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, స్థానిక సర్పంచ్ గుండి సీతా లక్ష్మి, మరియు ధనిశెట్టి సత్యనారాయణ ( ఎస్ఎంసీ చైర్మన్) చేతుల మీదగా పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అందరూ బాగా చదువుకొని ప్రతి ఒక్కరు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, గ్రామానికి, జిల్లాకు, మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. అంతేకాకుండా జీవితంలో ఎంత ఎదిగినా తల్లి, తండ్రి, గురువు, దైవం ఈ నలుగురిని మర్చిపోకూడదని ఈ సందర్భంగా




వారికి తెలిపారు. అంతేకాకుండా ప్రతి ఒక్క విద్యార్థి, విద్యార్థిని కూడా ప్రతిరోజు స్కూల్లో నిర్వహించే గేమ్స్ పిరియడ్ ను ఉపయోగించుకోవాలని తద్వారా శరీరక ఫిట్నెస్ మరియు మానసిక ఉల్లాసం కలుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి, గుండాల సర్పంచ్ గుండి సీతాలక్ష్మి, ఎస్ఎంసి చైర్మన్ ధనిశెట్టి సత్యనారాయణ, స్కూల్ హెడ్మాస్టర్ శ్రీలక్ష్మి ఎస్ఎంసి సభ్యులు మరియు స్కూల్ స్టాఫ్ విద్యార్థిని, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఈనెల21న అంతర్జాతీయ యోగా దినోత్సవం



రేపల్లె జనం రిపోర్టర్: స్థానిక శ్రీ ఏ బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉన్నత విద్యా శాఖ అధికారి ఉత్తర్వు లను అనుసరించి జూన్ 21 వతేదీ న జరుపబడు అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా కళాశాలకు దగ్గరలో ఉన్న చారిత్రక స్థలాలలో యోగాసనాలను ఎన్ ఎస్ ఎస్ మరియు ఎన్ సీ సీ విద్యార్థులు ఆరోగ్య పెంపొదల కోసం, శ్వాసపై ధ్యాస అనే కార్యక్రమాన్ని భట్టిప్రోలు లోని భౌద్ధ స్తూపం వద్ద నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమం లో యోగా మాస్టర్ వి పోలయ్య విద్యార్థులకి యోగా ట్రైనింగ్ ఇచ్చారు. ఎన్ సీ సీ ఆఫీసర్ కె బాలగురవయ్య, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎమ్. దాసు, రసాయన శాస్త్ర విభాగధిపతి బి కోటేశ్వరరావు మరియు విద్యార్థులు పాల్గొన్నారు...

## సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం



రేపల్లె జనం రిపోర్టర్:బాపట్ల జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో రేపల్లె ఐసీడీస్ ప్రాజెక్ట్ నందు ఈ రోజు అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా సామూహిక అక్షరాభ్యాశాలను నిర్వహించటం జరిగింది.ప్రతి అంగన్వాడీ సెంటర్ నందు క్రొత్త గ 3 సంవత్సరముల వయస్సు నిండిన పిల్లలను అంగన్వాడి నందు నమోదు చేసుకొని వారి తల్లితండ్రులకు ఆదర్శిల, నవచేతన పుస్తకాలపై అవగాహన కల్పించటం జరిగింది.తదుపరి 3 సంవత్సరములు పిల్లలు వున్న గృహములు గృహసందర్శనలు చేసి పిల్లలను అంగన్వాడీ నందు నమోదు చేయించుకోమని చెప్పటం జరిగింది.గురువారం రేపల్లె మున్సిపాలిటీ లోని 1స్ట్ వార్డ్ నందు పాల్గొనటం జరిగింది.ఈ కార్యక్రమంలోఎం సుచిత్ర సీడీపీఓవి అరుణ బి పి సివాణి, పద్మావతి, శివ పార్వతిఅంగన్వాడీ కార్యకర్తలు అంగన్వాడీ సహాయకులు తల్లుల్లుపాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా గుడిపల్లి వాణి ఆధ్వర్యంలో కేక్ కటింగ్



గుంటూరు(జనం రిపోర్టర్:కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా నెహ్రూనగర్ 4వ లైన్ మెయిన్ రోడ్డు ఇండియన్ బ్యాంకు వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు మహిళ సెక్రటరీ గుడిపల్లి వాణి ఆధ్వర్యంలో కూటమి నాయకులు కేక్ కటింగ్ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో దాసరి రాజా మాస్టార్,బత్తిన శంకర్,56 వ డివిజన్ ఇంచార్జ్ గుడిపల్లి నవీన్ కృష్ణ కన్నా అడ్వకేట్,గుడిపల్లి శివాజి,యర్రగోపు నాగేశ్వరావు,యద్దల రమేష్,అరవపల్లి శ్రీను,వీరిశెట్టి వినోద్,శేషయ్య,రామకృష్ణ,లోకేశ్వరి,కుమారి,నాగేశ్వరావు, 56 వ డివిజన్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గోకులం షెడ్డు ను ప్రారంభించిన ఎంపీపీ దాసరి సునీత





బుక్కరాయ సముద్రం జనం రిపోర్టర్: మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి పథకం నిధులతో నిర్మించిన గోకులం షెడ్డును ఎంపీపీ దాసరి సునీత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లోని పాడి రైతుల పశు వులు వర్షా కాలానికి ఎండా కాలానికి గురికాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా గోకులం షెడ్లను నిర్మించుకోవాలని రైతులకు సూచించింది . గోకులం షెడ్డు తోపాడి పరిశ్రమ గ్రామాల్లో పెరిగేందుకు ఎంతో ఆస్కారం ఉందన్నారు ఏడావులపర్తి గ్రామంలో సుదర్శన్ రెడ్డి నిర్మించుకున్న గోకులం షెడ్డును ఎంపీపీ ప్రారంభించారు. పశువులకు గోకులం చెట్లు ఎంతో ఉపయోగపడతాయన్నారు. అన్ని రకాల రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకునేందుకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీవో సుజాత నాయకులు బుల్లె నారాయణస్వామి చెరువు సంఘం ప్రెసిడెంట్, గోపాల్ రెడ్డి కృష్ణారెడ్డి వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ క్యాంపు..



పొన్నూరు జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని భవిత కేంద్రంలో గురువారం ప్రత్యేక ఫిజియోథెరపీ క్యాంపు జరిగింది. ఈ క్యాంపులో డాక్టర్ జి ప్రియదర్శిని పాల్గొని ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు ఫిజియోథెరపీ నిర్వహించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు క్రమం తప్పకుండా ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఫిజియోథెరపీ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో భవితా కేంద్రం ఉపాధ్యాయురాలు బి .విజయ కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

## పొన్నూరులో భారీగా రేషన్ బియ్యం పట్టివేత..



పొన్నూరు జూన్ 12 .జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం 29వ వార్డు షరాబజార్ తుకారం రైస్ మిల్లు దగ్గర గురువారం ఓ ఇంట్లో 40 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు అందిన సమాచారం మేరకు అర్బన్ సీఐ వీరానాయక్ వాటిని స్వాధీనం చేసుకున్నారు. రేషన్ బియ్యం నిల్వ చేసింది ఎవరు? అనే కోణంలో సీఐ విచారణ చేపట్టారు. పొన్నూరు పట్టణానికి చెందిన ఓ పార్టీ కి చెందిన వ్యక్తిగా ప్రాథమిక విచారణలో తేలినట్లు సమాచారం. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులకు స్వాధీనం చేసినట్లు సీఐ వీరా నాయక్ తెలిపారు.

## విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం. పాఠశాలప్రధానోపాధ్యాయులు ఎ ఆదిలక్ష్మి




రాజవొమ్మంగి, జూన్ 12 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక శ్రీ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం ప్రధానోపాధ్యాయులు ఏ ఆదిలక్ష్మి, పిఎంసి చైర్మన్ ఎం శ్రీనివాస్ అధ్యక్షతన ఎంపిపి గోము వెంకటలక్ష్మి, ఎంపిడిఓ ఎల్ యాదగిరీశ్వరరావు,ఎం ఇ ఓ 1 కె సత్యన్నారాయణ దొర ఎంఇఓ 2 టి సూరారెడ్డి అధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద ప్రతీ పాఠశాలకు సన్న బియ్యంతో విద్యార్థులకు వండిపెట్టాలనే కార్యక్రమంలో భాగంగా సన్న బియ్యం అందజేశారు. నూతన ఎడ్మిషన్ ప్రవేశాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సి హెచ్ శివకృష్ణ ,టి బొజ్జయ్య కొండబాబు,ఉదయ్,పాల్ బాబు,సి ఆర్ పి శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## పదోతరగతి లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి




రేపల్లె జనం రిపోర్టర్: ఆప్తమిత్ర స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన రేపల్లె మండలం లో 10 వ తరగతి పరీక్షా ఫలితాలలోప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు నగదు బహుమతి ప్రదానం ఆంధ్ర రత్న మునిసిపల్ హై స్కూల్లో ఆంధ్ర రత్న స్కూల్ విద్యార్థులకు, సర్వేపల్లి రాధా కృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్స్ అనగాని శివప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేయటం జరిగింది.గౌరవనీయులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమం లో రేపల్లె మండలంలో ప్రథమ స్థానం పొందిన మునిసిపల్ హై స్కూల్ విద్యార్థిని ఎన్ తేజశ్విని కి ఆప్తమిత్ర తరపున 10 వేలు, రెవిన్యూ శాఖా మాత్యులు అనగాని సత్య ప్రసాద్ 10 వేలు %ఎ%మొత్తం 20 వేల రూపాయలు నగదు బహుమతి ఇవ్వటం జరిగింది. మండలం లోని పది %శ్రీ%ప్రభుత్వ పాఠశాలలలో మొదటి స్థానం పొందిన విద్యార్థులకు ఆప్త మిత్ర తరపున 5 వేలు, రెవిన్యూ శాఖమాత్యులు అనగాని సత్య ప్రసాద్ %శ్రీ% 5 వేలు మొత్తం పది వేలు నగదు బహుమతి ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమం లో గూడపాటి శ్రీనివాస్ , పంతాని మురళి మోహన్ , గోగినేని పట్టాభి రామారావు ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో ఆప్త మిత్ర సభ్యులు కొండపనేని గిరిధర్,ఆకులసాయిరాం,కొక్కిలిగడ్డ ప్రసాద్, రవికిశోర్, వాకా వెంకటేశ్వరరావు, మోకా శ్రీనివాసరావు, గోపాలకృష్ణ, శ్రీలత, అనురాధ,రాగం. మాధవి,పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు...

## నేడు మూడు మండలాలకు విద్యుత్ సరఫరా అంతరాయం. ఎఇ టి గాబ్రియేల్



రాజవొమ్మంగి, జూన్ 12 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ పరిధిలో గంగవరం ఫీడర్ 33కెవి లైన్లు శుక్రవారం విద్యుత్ లైన్లు మరమ్మతులు లైన్లుకు దగ్గరగా ఉన్న చెట్ల కొమ్మలు నరుకుతున్న కారణంగా (ట్రీ కటింగ్ ) ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా వై.రామవరం ,అడ్డతీగల ,రాజవొమ్మంగి మండలాలకు ఉ.08.00 గం.నుండి మధ్యాహ్నం 1.00 గం.వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని రంపచోడవరం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి గాబ్రియేల్ ఓప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా ఆయన కోరారు

## స్కూళ్లు ప్రారంభం - ఈ విద్యాసంవత్సరంలో వచ్చే మార్పులు ఇవే!



రేపల్లె. జనం రిపోర్టర్:నేటి నుంచి అమల్లోకి రానున్న 2025-26 విద్యాసంవత్సరంలో మార్పులు - జీఓ నెంబర్ 117ను రద్దు చేసి కొత్తగా 9 రకాల పాఠశాలల విధానంవేసవి సెలవులు ముగిశాయి. ఇవాళ్టి నుంచి బడులు తెరుచుకోనున్నాయి. విద్యావ్యవస్థలో మార్పులు తీసుకొచ్చిన ప్రభుత్వం, తొలిరోజునే పిల్లలకు పాఠ్య, నోటు పుస్తకాలు అందించనుంది. బట్టలు, బూట్లు, సాక్సులు, బెల్టు, బ్యాగ్‌తో కూడిన కిట్ ఇవ్వటంతో పాటు నేటి నుంచి బడికి పోదాం'కార్యక్రమం కూడా అమలు చేయనున్నారు.కొత్తగా 9 రకాల పాఠశాలల విధానం: రాష్ట్రంలో నేటి నుంచి పాఠశాలలుపునఃప్రారంభమవుతున్నాయి2025-26విద్యాసంవత్సరంలో ప్రభుత్వం అనేక మార్పులు తీసుకొచ్చింది. రాష్ట్ర చరిత్రలో మొదటిసారి పాఠశాలలు పునఃప్రారంభమయ్యే సమయానికే పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను వందశాతం బడులకు చేరవేశారు. బడులు తెరిచిన రోజే వాటిని అందించనున్నారు. వైసీపీ ప్రభుత్వంలో పాఠశాల విద్యలో విధ్వంసం సృష్టించిన జీఓ-117ను రద్దు చేసి కొత్తగా 9 రకాల పాఠశాలల విధానాన్ని కూటమి ప్రభుత్వం తీసుకొచ్చింది.ఆదర్శ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటు: రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా ఈ ఏడాది 8 వేల 398 ఆదర్శ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేసింది. ప్రాథమిక స్థాయిలో తరగతికి ఒక టీచర్ చొప్పున వీటిల్లో ఉంటారు. పిల్లలు 60 లోపు ఉంటే ప్రధానోపాధ్యాయ పోస్టుతోపాటు ముగ్గురు టీచర్లను ఇస్తారు. ఉపాధ్యాయ బదిలీలు ప్రతి ఏటా నిర్వహించేందుకు ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చారు. దీని ప్రకారం ఈ ఏడాది బదిలీలు నిర్వహించారు. రాష్ట్రంలో 13వందల 73 మంది సబ్జెక్టు టీచర్లకు హెచ్ఎం గ్రేడ్-2గా పదోన్నతులు కల్పించారు. 3 వేల 382 మంది ఎస్జీటీలకు సబ్జెక్టు టీచర్లు, హెచ్ఎంలుగా పదోన్నతి ఇచ్చారు.సెమిస్టర్ల వారీగా పుస్తకాలు: పాఠ్యపుస్తకాలపై ఎలాంటి రాజకీయ నేతల చిత్రాలు లేకుండా ఆకర్షణీయంగా తీసుకొచ్చారు. వాటిని సెమిస్టర్ల వారీగా ముద్రించారు. 3 నుంచి 5తరగతులకు గతంలో 12 పుస్తకాలు ఉండగా ఇప్పుడు సెమిస్టర్‌లో నాలుగు పాఠ్యపుస్తకాలకు కుదించారు. ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు తెలుగు, ఆంగ్లం, హిందీ కలిపి ఒక్కటిగా ముద్రించారు. దీంతో పాఠ్యపుస్తకాల బరువు, సైజు తగ్గిపోయింది. వందశాతం పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను ఇప్పటికే బడులకు చేరవేశారు.ఏడాది నుంచి విలువల విద్య పుస్తకాలు: విద్యార్థుల సంఖ్య పెరిగినా ఇబ్బంది లేకుండా ఉండేందుకు అదనంగా ప్రతి జిల్లా కేంద్రంలోనూ 4 శాతం పుస్తకాలు నిల్వలు ఉంచారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు ఈ ఏడాది నుంచి విలువల విద్య (%ఖుశ్రీబవం జునబఖ్అశీఅ%) పుస్తకాలను అందించనున్నారు. ప్రభుత్వ సలహాదారు, ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు సూచనలతో రాష్ట్ర విద్య పరిశోధన, శిక్షణ మండలి ఈ పాఠ్యపుస్తకాలను రూపొందించింది. రాజ్యాంగం విలువలు తెలిసేలా మినీ రాజ్యాంగ పుస్తకాలను విద్యార్థులకు అందిస్తున్నారు.జీఓ-117ను రద్దు చేయడంతో: ఫాండేషనల్, బేసిక్, ఆదర్శ ప్రాథమిక పాఠశాలల్లో ప్రవేశాలకు ఆరేళ్ల వరకు తీసుకుంటారు. ఐదేళ్ల వయసు నుంచి ఆరేళ్ల వరకు ప్రవేశాలు కల్పిస్తారు. ఈ 3 స్కూళ్లు ఇంటికి కిలోమీటరు, 6-8 తరగతులు ఉండే స్కూళ్లు మూడు కిలోమీటర్ల దూరంలో ఉంటాయి. ఈ నిర్ణీత దూరంలో బడులు లేకపోతే ప్రభుత్వం రవాణా భత్యం చెల్లిస్తుంది. వీటిని నేరుగా తల్లుల ఖాతాల్లో వేస్తారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ-117ను రద్దు చేయడంతో మిగిలిన సబ్జెక్టు టీచర్లలో కొందర్ని క్లస్టర్ స్థాయిలో ఉంచారు.బడికి పోదాం కార్యక్రమం: వారిని ఎవరైనా ఉపాధ్యాయులు బడికి సెలవు పెడితే అక్కడికి పంపిస్తారు. 4 వేల 693 మంది స్కూల్ అసిస్టెంట్‌లను ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులుగా సర్దుబాటు చేశారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలతోపాటు మూడు జతల ఏకరూప దుస్తులు, బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు, బ్యాగ్‌ను కలిపి కిట్‌గా ఇస్తారు. పాఠశాలల్లో ప్రవేశాలు పెంచేందుకు ఇవాళ్టి నుంచి 'బడికి పోదాం'కార్యక్రమం అమలు చేస్తారు.విద్యార్థుల సంఖ్య ఆధారంగా పనులు: ప్రభుత్వ స్కూళ్లలో గత ప్రభుత్వంలో అసంపూర్తిగా వదిలేసిన నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు దాదాపు 7 వేల 500 కోట్ల రూపాయల వరకు అవసరం కానున్నట్లు అంచనా వేశారు. ఈ విద్యా సంవత్సరంలో వచ్చే ప్రవేశాలు, విద్యార్థుల సంఖ్య ఆధారంగా మౌలికసదుపాయాల పనులు చేపట్టనున్నారు. ప్రభుత్వ బడులకు స్టార్ రేటింగ్ ప్రకారం సదుపాయాలు కల్పించేందుకు మరో ప్రతిపాదన సిద్ధం చేశారు. అన్ని బడులకు స్టార్ రేటింగ్ రావాలంటే 13,000 కోట్ల రూపాయలు అవసరం కానున్నాయిఅని విశ్వసనీయవర్గాల సమాచారం

# విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా ప్రారంభమైన అంతర్జాతీయ కాన్ఫరెన్స్..

పొన్నూరు జులై 12. జనం రిపోర్టర్:పేదవారికీ, గ్రామీణ ప్రాంతాల వారికి కూడా టెక్నాలజీ అందుబాటులో ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని, ఇది సామాజిక న్యాయానికి సంబంధించి కీలకమని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లోని సీఎస్ఈ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ సల్మాన్ అబ్దుల్ మోయిజ్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ అండ్ ఇన్ఫర్మాటిక్స్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో "సెకండ్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ నెట్‌వర్క్స్ అండ్ సాఫ్ట్ కంప్యూటింగ్" అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించనున్న అంతర్జాతీయ కాన్ఫరెన్సును గురువారం ఘనంగా ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించిన అనంతరం కాన్ఫరెన్స్‌కు సంబంధించిన ప్రొసీడింగ్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కాన్ఫరెన్స్‌కు సంబంధించిన ప్రొసీడింగ్స్ పుస్తకంలో దేశ విదేశాల నుంచి 130కు పైగా పరిశోధన పేపర్లను పొందుపరిచారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లోని సీఎస్ఈ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ సల్మాన్ అబ్దుల్ మోయిజ్ మాట్లాడుతూ వ్యక్తిగత డేటా ఎలా సురక్షితంగా నిల్వ చేయాలి? ఎలా ఉపయోగించాలి అనే దానిపై నైతిక నిర్ణయాలు అవసరమన్నారు. దీనిని హెల్త్‌కేర్, ఫైనాన్స్, సోషల్ మీడియా వంటి రంగాల్లో అన్వయించవచ్చునని పేర్కొన్నారు. మిషన్ లెర్నింగ్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అల్గోరిథమ్స్‌లో పక్షపాతం లేకుండా ఉండేలా చూడాలన్నారు. ఈ విధానం ఉద్యోగ నియామకం, క్రెడిట్ స్కోరింగ్, మరియు న్యాయవ్యవస్థలలో ఇది ముఖ్యమైనదన్నారు. హ్యాకింగ్, డేటా మానిప్యులేషన్, డీప్‌ఫేక్స్ వంటి విపత్కర అంశాలను నియంత్రించేందుకు నైతిక దృక్కోణం అవసరమన్నారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌లో నైతిక ప్రమాణాలు ఏర్పరచి, క్షమించరాని ప్రవర్తనలను నియంత్రించవచ్చు. పిల్లలు, యువత వాడే డిజిటల్ కంటెంట్‌లో బాధ్యతాయుతమైన నియంత్రణలు అవసరమన్నారు. బిట్‌కాయిన్ మైనింగ్ లేదా బాట్‌నెట్ల వంటివి పర్యావరణ హానికరంగా మారుతున్న తరుణంలో కంప్యూటింగ్ వనరుల వినియోగం గురించి బాధ్యతాయుత నిర్ణయాలు అవసరమని తెలియజేసారు. హైదరాబాద్‌లోని టీసీఎస్ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ బాల ప్రసాద్ పెద్దిగారి మాట్లాడుతూ ట్రాఫిక్ పరిస్థితులు, జీపీఎస్ సమాచారం, రోడ్డు భద్రతను విశ్లేషించి తగిన నిర్ణయాలు తీసుకోవడంలో ఏజెంటిక్ ఏఐ కీలకంగా పనిచేస్తుందన్నారు. జ్ఞాపకాలు గుర్తు చేయడం, షెడ్యూల్ ప్లానింగ్, ఈమెయిల్లకు స్పందించడం వంటి పనుల్లో సిరి, అలెక్సా లాంటి సహాయకులు ఏజెంటిక్ ఏఐ తో పనిచేస్తుంటారని పేర్కొన్నారు. మార్కెట్ ట్రెండ్‌లు, కస్టమర్ బిహేవియర్‌ను విశ్లేషించి వ్యాపార నిర్ణయాలు తీసుకోవడంలో ఈ టెక్నాలజీ సహాయపడుతుందన్నారు. ఇది ఫైనాన్షియల్ అనలిటిక్స్ సీఆర్ఎం, ఈఆర్పీ సిస్టమ్స్‌లో వర్తిస్తుంది. రోగి ఆరోగ్య డేటా ఆధారంగా వ్యాధి పతనాన్ని అంచనా వేయడం, వైద్య సూచనలు ఇవ్వడం లాంటి సేవల్లో ఏజెంటిక్ ఏఐ ఉపయోగపడుతుందని వెల్లడించారు. వినియోగదారుల ప్రశ్నలకు అనుకూలమైన, వ్యక్తిగతీకృత సమాధానాలు ఇవ్వడం దీనికి ఏజెంటిక్ శక్తులుండే బోట్‌లు ఉపయోగపడతాయి. విద్యార్థుల నైపుణ్యాలు, బలహీనతలు గుర్తించి వారికి తగిన విధంగా విద్యా పాఠ్యాలు అందించడంలో ఏజెంటిక్ ఏఐ ఉపయోగపడుతుందన్నారు. ఆటల్లో స్మార్ట్ నాన్‌ప్లేయర్ క్యారెక్టర్లు ఆటగాడి చర్యలకు తగిన స్పందన చూపించేలా కూడా డిజైన్ చేయవచ్చునని వెల్లడించారు. హైదరాబాద్‌లోని టెక్ క్యూబ్స్ ఏఐ అండ్ కన్సల్టెంట్స్ సీఈవో సునీల్ కుమార్ మాట్లాడుతూ హెచ్ఆర్, ఫైనాన్స్, సప్లై చైన్, కస్టమర్ సర్వీస్ %-% సమన్వయంతో పని చేయాలన్నారు. ఇక్కడ మల్టీ%-%ఏజెంట్ ఏఐ సిస్టమ్స్ కీలకమని తెలియజేసారు. అనిశ్చిత పరిస్థితులలోనూ (అవకాశాలు/సందేహాల మధ్య) సరైన నిర్ణయాలు తీసుకోవడానికి ఫజ్జీ లాజిక్ ఉపయోగపడుతుందన్నారు. న్యూరల్ నెట్‌వర్క్‌ల సహాయంతో ముందస్తు డేటా ఆధారంగా వ్యాపార ప్రవర్తనలను అంచనా వేయడం సులభమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వర్సిటీ ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ డీ.విజయరాము, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## నగర పాలక ఆధ్వర్యంలో కోతుల బెడదకు చెక్....



రామగుండం జనం రిపోర్టర్:రామగుండం:జూన్12. రామగుండం నగరంలో త్వరలో కోతుల బెడద తీరిపోనుంది. కోతుల సమస్యకు సంబందించి ప్రజల నుండి అనేక ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో, వాటిని బందించి సుదూరంగా ఉన్న అడవులలో వదిలియడానికి జిల్లా కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారి కోయ శ్రీ హర్ష ఆమోదంతో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ అరుణ శ్రీ ఆదేశాల మేరకు, రామగుండం నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు రూ 10 లక్షల అంచనా వ్యయంతో టెండర్లు పిలిచారు. టెండర్ దక్కించుకున్న ఏజెన్సీ బుధ , గురువారాల్లో రామగుండం రైల్వే స్టేషన్ తోపాటు పరిసరాలలో ఉన్న కోతులను పట్టి పంజరాలలో బంధించారు. పట్టిన కోతులను వాహనాలలో తరలించి దూరంగా ఉన్న అడవులలో వదిలి వేయనున్నారు. నగరంలో అన్ని చోట్ల కోతులను పట్టిస్తున్నామని రామగుండం నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ తెలిపారు . ఇంకా ఎక్కడైనా కోతుల బెడద ఉంటే నగర పాలక సంస్థ కాల్ సెంటర్ నెంబర్ : 960 3666 444 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.

## మంత్రుల పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు....
## జూన్ 13న పెద్దపల్లి జిల్లాలో 3 మంత్రుల పర్యటన...
### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.....




రామగుండం:జనం రిపోర్టర్:రామగుండం:జూన్ 12.నేడు అనగా జూన్ 13న. పెద్దపల్లి జిల్లాలో జరగనున్న మంత్రుల పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంత్రుల పర్యటన నేపథ్యంలో జరుగుతున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎలిగేడు మండల హెడ్ క్వార్టర్ లో నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనం, సమీకృత జిల్లా కలెక్టరేట్ సమీపంలో నిర్మించిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్, వ్యవసాయ మార్కెట్ యార్డులోని మహిళా పోలీస్ స్టేషన్, జెండా చౌరస్తా వద్ద నిర్మించనున్న మార్కెట్, చందంపల్లి, రాంపల్లి లో పంపిణీ చేయనున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ, జూన్ 13న పెద్దపెల్లి జిల్లాలో రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ పరిశ్రమలు శాఖ మంత్రివర్యులు డి. శ్రీధర్ బాబు, సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పర్యటించనున్నారని, ఇందులో భాగంగా నూతనంగా నిర్మించిన నాలుగు పోలీస్ స్టేషన్లను మంత్రులు ప్రారంభిస్తారని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పట్టణంలో నిర్మించనున్న మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని, అనంతరం చందంపల్లి లో (196), రాంపల్లి లో (288) నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారని, అక్కడే బహిరంగ సభలో కూడా పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. మంత్రుల పర్యటన నేపథ్యంలో జిల్లాలో ఎక్కడ ట్రాఫిక్ సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్దకు మంత్రులు వచ్చేందుకు ప్రత్యేక రూట్ ఏర్పాటు చేయాలని, అక్కడ సభ సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. చందంపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ వద్ద వీఐపీలకు ప్రత్యేకంగా సీటింగ్ అరేంజ్మెంట్ చేయాలని, ప్రజలకు అవసరమైన మేర త్రాగునీరు అందుబాటులో పెట్టాలని, భోజన ఏర్పాట్ల వద్ద ఎక్కువగా జనం ఒకే చోట రాకుండా ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ పర్యటనలు జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, ఏసిపి కృష్ణ , ఎలిగేడు తహసిల్దార్ యాకన్న, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, పిడీ హౌసింగ్ రాజేశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి శ్రామికుల బకాయిలు వెంటనే ఇప్పించండి సిపిఐ కొమ్ము ఆనందం...



చాట్రాయి,జనం రిపోర్టర్:ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం చాటాయి మండలం చీపురుగూడెం లో ఉపాధి శ్రామికుల బకాయిలు వెంటనే ఇప్పించండి సిపిఐ అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం, చాట్రాయి మండల కార్యదర్శి కొమ్ము ఆనందం చీపురుగూడెం లోని చింతలకుంట దగ్గర పనిచేస్తున్న ఉపాధి కూలీలను మర్రి బంధంలో పంట కాలువలలో పనిచేస్తున్న, కూలీలను ఆనందం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రామికులు అయ్యా ఏప్రిల్ నెల దగ్గర నుంచి పని చేస్తున్నా మాకు ఒక్క రూపాయి కూడా వేతనాలు జమ కాలేదని కూలి డబ్బులు రాక అనేక ఇబ్బందులు పడుతున్నామని. పచారీ సరుకుల షాపుల వద్ద కనీసం అప్పులు కూడా పుట్టటం లేదని అనారోగ్య సమస్యలు వచ్చినా కనీసం మందు బిల్లలు కూడా డబ్బులు లేవని కూలీలు మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా కొమ్ము ఆనందం మాట్లాడుతూ ప్రభుత్వం కూలీల సమస్యలను అర్థం చేసుకొని డబ్బులు వెంటనే ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## పోలీస్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్



రామగుండంజనం రిపోర్టర్:రామగుండం:జూన్ 12. గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 13వ. డివిజన్ విటల్ నగర్ లో రోహిణి ఫౌండేషన్ వారి సహకారంతో పోలీస్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి క్యాంపుకు గోదావరిఖని ఏసిపి ఎం. రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి లు హాజరై ఇట్టి మెడికల్ క్యాంపు ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇట్టి ఉచిత మెడికల్ క్యాంపులో బిపి షుగర్, హెచ్ బి, ఓరల్ క్యాన్సర్, డెంటల్ సంబంధిత వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందిచడం జరిగింది. పరీక్షలు ఏదైనా ఆరోగ్య సమస్య ఉన్నట్లయితే పెద్దపల్లి గవర్నమెంట్ హాస్పిటల్ కి రిఫర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ.... ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని చెడు అలవాట్లకి దూరంగా ఉండాలని, రెగ్యులర్ గా హెల్త్ చెకప్ లు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. రోహిణి ఫౌండేషన్ సహకారంతో నిర్వహించే ఇట్టి ఉచిత మెడికల్ క్యాంపును అందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై రమేష్, డాక్టర్లు నిదిన్, అఖిల, ధనుంజయ్, అరుణ్, అఖిల, అసిస్టెంట్ శివ, విఠల్ నగర్ ప్రాంత ప్రజాప్రతినిధులు చుక్కల శ్రీనివాస్, కుక్కట్ల ఓదెలు, మల్లయ్య, రవి, రామ్ కుమార్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## టి యు సి ఐ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక




అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధిజనం రిపోర్టర్:టి యు సి ఐ జిల్లా అధ్యక్షులుగా జిల్లా అధ్యక్షులు ప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి అరుణ్ కుమార్ గురువారం తెలిపారు. బుధవారం అమరచింత పట్టణంలోని మాస్ లైన్ కార్యాలయం వద్ద జరిగిన జిల్లా ప్రథమ మహాసభల్లో నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర కార్యవర్గం సమక్షంలో ఎన్నుకున్నట్టు ఆయన తెలిపారు. ఉపాధ్యక్షులు సి.రాజు కార్యదర్శి పి. అరుణ్ కుమార్ సహాయ కార్యదర్శిబి. గణేష్ కోశాధికారి ఎదుట్ల కుర్మయ్య జిల్లా కమిటీ సభ్యులు సామేల్, కుర్మన్న ప్రేమరత్నం,ఎన్.శ్రీను,చెన్నయ్య, కిష్టన్న షాహేధ, సుబ్బయ్య రాజు,రంగన్న,యేసేపు తో పాటుమరో కో ఆప్షన్స్ ఎన్నుకున్నట్లు అరుణ్ కుమార్ తెలిపారు.

## కార్పొరేషన్ డివిజన్ల పెంపుదల డ్రాఫ్ట్ నోటిఫికేషన్ పై డిప్యూటీ కమిషనర్ కు సిపిఎం వినతిపత్రం....



రామగుండంజనం రిపోర్టర్: రామగుండం:జూన్ 12. రామగుండం కార్పొరేషన్ డివిజన్ల పెంపుదల డ్రాఫ్ట్ నోటిఫికేషన్ పై అభ్యంతరాలు సూచనలతో డిప్యూటీ కమిషనర్ కు సిపిఎం నాయకులు వినతిపత్రం అందించారు. గత వారం రోజుల క్రితం రామగుండం కార్పొరేషన్ లోని 50 డివిజన్లను 60 డివిజన్లుగా పెంపుదల చేస్తూ, రామగుండం మున్సిపల్ కమిషనర్ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎన్ టి పి సి రామగుండం ఏరియాలో కొత్తగా చేసిన డివిజన్లలో ఇంటి నంబరు ఏక్కడ ప్రారంభమై ఎక్కడ ముగుస్తుందో వివరంగా పొందుపరచలేదు, అలాగే భీమునిపట్నం ఏరియాను మూడు పార్టులుగా మూడుడివిజన్లో చేర్చారు, ఏ పార్టు ఎక్కడి నుండి ప్రారంభమైతదో సూచించలేదు, ప్రస్తుతం రెండవ డివిజన్ గా ఉన్న అన్నపూర్ణ కాలనీ 4-2 ఇంటి నెంబర్ తో గల ఏరియా ను ఏ డివిజన్లోనూ సూచించలేదు, డివిజన్ల హద్దులతో కూడిన మ్యాప్ , ప్రకటించాలని, రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి కొత్త డివిజన్ల తుది రూపం ఇవ్వాలని కోరడం జరిగింది. ఇలాంటి పలు సూచనలతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ కమిషనర్ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎంఎన్టిపిసి రామగుండం ఏరియా కార్యదర్శి ఎం. రామాచారి, జిల్లా కమిటీ సభ్యులు ఎన్. బిక్షపతి పాల్గొన్నారు.

## సరస్వతీ శిశు మందిరులో గాయత్రి హెూమం




అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధిజనం రిపోర్టర్:శ్రీ సరస్వతి శిశు మందిర్ అమరచింత పాఠశాల యాజమాన్యం ఆచార్య బృందం గురువారం పాఠశాలలో గాయత్రి హెూమం నిర్వహించారు. 12వ తారీకు జూన్ నెల పాఠశాల పున: ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ఈ హెూమం నిర్వహించారు. గాయత్రి హెూమం విద్యార్థులతో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల సమితి అధ్యక్షులు ఎల్ల బాలస్వామి ఉపాధ్యక్షులు సురేందర్ ప్రధానాచార్యులు మహేష్ ఆచార్ల బృందం కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆత్మకూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఐఈఓ



ఆత్మకూర్ వనపర్తి జిల్లా ప్రతినిధిజనం రిపోర్టర్:ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలోని లెక్చలర్లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గత సంవత్సరం కంటే 30% విద్యార్థుల సంఖ్య పెరగాలని లెక్చరర్లను ఆదేశించారు. విద్యార్థుల అడ్మిషన్స్ పై ఆరా తీశారు. లెక్చరర్స్ రెండు బృందాలుగా



విడిపోయి ఒక బృందం అడ్మిషన్స్ కోసం తిరగాలని మరో బృందం కళాశాలలో అందుబాటులో ఉండి టిసి అందించిన వెంటనే పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు అందజేయాలని సూచించారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో అత్యధికంగా ఉత్తీర్ణత శాతం వచ్చేటట్లు లెక్చరర్స్ కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ భాగ్య వర్ధన్ రెడ్డి, లెక్చరర్స్ విశ్వేశ్వర్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## పాఠశాలకు పోడియం ను బహుకరించిన పూర్వ విద్యార్థులు




అమరచింత/ వనపర్తి జిల్లా ప్రతినిధి /జనం రిపోర్టర్:అమరచింత పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 2024 - 25 బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ,10000 విలువ గల పోడియం (వేదిక) ను గురువారం హెచ్ఎం కృష్ణవేణి కి అందజేశారు. విద్యార్థులు ఆఫ్నాన్, మురళి, గౌతమ్, నందిని, స్నేహారాణి, కీర్తన, జెస్సికా విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలకు చిరు సహాయం చేసేందుకు పోడియంను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి




అమరచింత /వనపర్తి జిల్లా ప్రతినిధి/జనం రిపోర్టర్:అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని ఐదవ వార్డులో గురువారం మున్సిపల్ అధికారులు 100 రోజుల ప్రణాళికలో భాగంగా డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. సీనియర్ అసిస్టెంట్ ఆనంద్, వార్డు ఆఫీసర్ మునిస్వామి సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరిగి దోమల నివారణ అలాగే పరిసరాల పరిశుభ్రతలపై కాలనీవాసులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంటి చుట్టు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మురుగు నీటిని నిల్వ ఉంచరాదని దానివల్ల దోమలు పెరిగి పలు రోగాలకు కారణం అవుతాయని కాలనీవాసులకు తెలిపారు.

## ఫ్యాబ్రికేషన్ కార్మికులకు రావలసిన వేతనం ఇప్పించిన
### -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



కుత్బుల్లాపూర్ జనం రిపోర్టర్:కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దూలపల్లి ఇండస్ట్రీ ఏరియాలో "ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్" లో ఓనర్ కిషోర్ దగ్గర అమరేందర్ కుమార్, డీజే, మంతోష్, ముగ్గురు కార్మికులు ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్ లో గత కొన్ని సంవత్సరల నుంచి ఫ్యాబ్రికేషన్ ఓనర్ కిషోర్ దగ్గర చేసేవారు... కొన్ని అనివార్య కారణాలవల్ల వేతనం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తూ ఫ్యాబ్రికేషన్ వర్క్ మానేయడం జరిగింది.. మొత్తం ముగ్గురికి కలిపి రావాల్సిన వేతనం 70,000/- వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు ఫ్యాబ్రికేషన్ ఓనర్ కిషోర్ ను ఎంత అడిగిన నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికులు అమరేందర్ కుమార్, డీజే, మంతోష్, తమకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తమకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి.. హుటాహుటిన ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్ దగ్గరికి వెళ్లి ఓనర్ కిషోర్ తో పలుమార్లు చర్చించి కార్మికులు ముగ్గురికి కలిపి మొత్తం రావాల్సిన వేతనం, 70,000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... ఫ్యాబ్రికేషన్ కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన రవి కి ప్రత్యేక ధన్యవాదాలు, తెలియజేశారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

# భారీ ఎత్తున ప్లాస్టిక్ స్వాధీనం సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడొద్దు



జనం రిపోర్టర్ - బాపట్ల జిల్లా:- బాపట్ల పురపాలక సంఘ పరిధిలో ఈరోజు ఉదయం మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి ఆదేశాలతో భారీ ఎత్తున ప్లాస్టిక్ ను పారిశుధ్య విభాగ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పక్కా సమాచారంతో కోటా వారి వీధిలో గల గోడౌన్ నందు భారీగా నిల్వ ఉంచిన సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పిస్తున్నప్పటికీ వ్యాపారస్తులు విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తున్నారన్నారు.%+ా. మీా. చీా%. 80,తేదీ. 29-11-2022 ను అనుసరించి దుకాణ దారుని ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయడమే కాక వారిపై ప్రాసిక్యూషన్ కేసులు ఫైల్ చేయబడినని తెలియజేయడమైనది.ప్రజలు కూడాను ప్లాస్టిక్ స్వచ్ఛందంగా నిషేధించి గుడ్డ సంచులను ఉపయోగించాలని కోరారుఈ తనిఖీల నందు శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్,సి.హెచ్.కరుణ మరియు పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.25 డివిజన్లోని కుక్కల బెడద మంచినీటి సరఫరా శానిటేషన్ అస్తవ్యస్త పై కమిషనర్ అరుణశ్రీ కి వినతి పత్రం అందజేత....

## తాజా మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు....

రామగుండం:జనం రిపోర్టర్:రామగుండం:జూన్ 12. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 25వ. డివిజన్లో సానిటేషన్, కుక్కల బెడద, మంచినీటి సమస్యలతో డివిజన్ ప్రజలు సతమతమవుతున్నారని, వెంటనే వీటిని పరిష్కరించాలని తాజా మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు ఇంచార్జ్ కమిషనర్ అరుణశ్రీ కి వినతి పత్రాన్ని అందజేశారు.డివిజన్లో పాదాచారులు నడుచుకుంటూ వెళ్లాలంటే కుక్కల చూసి భయంతో పరిగెత్తవలసి వస్తుందని, అలాగే కొన్ని రోజులుగా మంచినీరు సమయపాలన లేకుండా ఇస్తున్నారని అన్నారు. డివిజన్లో చాలామంది కూలీ పనులు చేసుకునే వారు సమయానికి పంపు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాగే ఎత్తుగా ఉండే ప్రదేశాలలోకి మంచినీరు ప్రెషర్ తో రావడంలేదని అన్నారు.శానిటేషన్ సరిగ్గా లేదని వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తాజా మాజీ కార్పొరేటర్ అన్నారు. ఈ సమస్యలపై వెంటనే రామగుండం ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీ స్పందించి, సంబంధిత అధికారులచే సమస్యలను పరిష్కరించాలని నగునూరి సుమలత రాజు డిమాండ్ చేశారు.

## వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రదాన మురుగునీటి కాలువల్లో పూడిక తీత పనులు....




రామగుండంజనం రిపోర్టర్:రామగుండం:జూన్ 12. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. నగరంలోని 26 , 28, 33 డివిజన్లతో పాటు ఇతర డివిజన్లలో కూడా ప్రదాన మురుగునీటి కాలువల్లో పూడిక తీత పనులు, రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చే కార్యక్రమం చేపట్టారు . అలాగే అశోక్ నగర్ వాటర్ ట్యాంక్



ఏరియాలలో త్రాగు నీటి స్వచ్ఛత నిర్ధారించుకోవడానికి క్లోరిన్ పరీక్షలు నిర్వహించి, ఇంటింటి నుండి చెత్త సేకరణ , తడి చెత్త , పొడి చెత్త వేర్వేరుగా విభజించి ఇవ్వడం , రీ సైకిలింగ్ , ప్లాస్టిక్ నిషేధం ,కుక్క కాటు బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై, వివిధ డివిజన్లలో ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ఎఫ్ సి ఐ రోడ్డులో ఉన్న వీధి వ్యాపారులకు పి ఎం స్వనిధి పథకంపై అవగాహన కల్పించడంతో పాటు ప్రదాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన , ప్రదాన మంత్రి సురక్షా బీమా యోజన బాండ్లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ పర్యవేక్షణలో వేర్వేరుగా నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ , డి ఇ లు షాభాజ్ , జమీల్ , ఎ ఇ తేజస్విని, సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , కుమార స్వామి , కిరణ్ , మెప్మా సి ఓ లు ఊర్మిళ , శమంత , జూనియర్ అసిస్టెంట్ సరిత , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , యు బి ఐ బ్యాంక్ మేనేజర్ భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....



రామగుండంజనం రిపోర్టర్:రామగుండం:జూన్ 12. గురువారం పెద్దపల్లి జిల్లా గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ తనిఖీ సమయంలో గ్రంథాలయంలో ఉన్న పాఠకులతో గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న అన్ని సదుపాయాల గురించి కలెక్టర్ చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యేందుకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో లేని పక్షంలో వివరాలు అందించాలని, వెంటనే వాటిని తెప్పించి అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటామని, గ్రంథాలయానికి వచ్చే పాఠకుల హాజరు రిజిస్టర్ పరిశీలించారు. గ్రంథాలయాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ పరీక్షలలో మంచి ఫలితాలు వచ్చేలా బాగా చదువుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సుదీర్ఘకాలంగా తప్పించుకు తిరుగుతున్న అంతర్రాష్ట్ర ట్రాన్స్‌ఫార్మర్ల దొంగ అరెస్ట్..!!

### 300కి పైగా కేసులలో నిందితుడిని ఉత్తర ప్రదేశ్‌లో చాకచక్యంగా పట్టుకున్న నవాబ్‌పేట్ ఎస్ఐ అరుణ్ కుమార్..!!







వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనం రిపోర్టర్: వికారాబాద్‌జిల్లా పోలీస్ కార్యలయం నవాబుపేట్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ అరుణ్ కుమార్ మరియు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, ఐపీఎస్ .వికారాబాద్ జిల్లాతో పాటు పలు పొరుగు జిల్లాలలో రైతులు మరియు విద్యుత్ శాఖకు తీవ్ర నష్టం కలిగిస్తూ, సంవత్సరాలుగా పోలీసులకు సవాలుగా మారిన అంతర్రాష్ట్ర ట్రాన్స్‌ఫార్మర్ల దొంగ నందులాల్ రాజ్ బార్‌ను నవాబ్‌పేట్ పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేశారు. జిల్లాలో 30కి పైగా ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనం కేసులలో నాన్-బెయిలబుల్ వారెంట్లు ( ఎన్.బిడబ్ల్యూఎస్ ) పెండింగ్‌లో ఉన్న ఇతడిని, వారం రోజుల పాటు శ్రమించి ఉత్తర ప్రదేశ్‌లోని అతని స్వస్థలంలో అదుపులోకి తీసుకున్నారు. అన్నీ జిల్లాలో కలిపి ఇతనిపైన 300 పైన కేసులలో ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనం కేసులు నమోదు అయి ఉన్నాయి.కేసు పూర్వాపరాలు మరియు నిందితుని నేర చరిత్ర: నిందితుడు నందులాల్ రాజ్ బార్ (వయస్సు 35, స్వామి చరణ్, వృత్తి: గ్యాస్ వెల్డింగ్, నివాసం: చెన్నై గ్రామం, బిలాదియా గుంజన్, అజంగఢ్ జిల్లా, ఉత్తర ప్రదేశ్) ఒక వ్యవస్థీకృత నేరస్థుడు. ఇతను తన గ్యాస్ వెల్డింగ్ వృత్తిని అడ్డుపెట్టుకుని, నిర్మానుష్య ప్రాంతాలలోని వ్యవసాయ క్షేత్రాల వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను లక్ష్యంగా చేసుకుంటాడు. అందులోని అత్యంత విలువైన కాపర్ వైరు మరియు ఆయిల్‌ను దొంగిలించి ఇతర రాష్ట్రాలలో అమ్మి సొమ్ము చేసుకుంటాడు.2020-21 సంవత్సరాలలో నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 10కి పైగా కేసులలో అరెస్ట్ అయి జైలుకు వెళ్ళాడు. అనంతరం బెయిల్‌పై బయటకు వచ్చి, వికారాబాద్ గౌరవ జె ఎఫ్ సి ఎం కోర్టులో జరుగుతున్న విచారణకు హాజరు కాకుండా పరారీలో ఉన్నాడు. దీంతో న్యాయస్థానం నిందితుడిపై నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేసి, తక్షణమే పట్టుకుని కోర్టు ముందు హాజరుపరచాలని పోలీసులను ఆదేశించింది.పోలీసుల ప్రత్యేక ఆపరేషన్: న్యాయస్థానం ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్ పర్యవేక్షణలో, నవాబ్‌పేట్ ఎస్ఐ అరుణ్ కుమార్ మరియు వారి సిబ్బందితో ఒక ప్రత్యేక బృందం ఏర్పడింది. నిందితుడు ఉత్తర ప్రదేశ్‌లో ఉన్నట్లు పక్కా సమాచారం అందుకుని, అక్కడికి వెళ్ళారు. వారం రోజులకు పైగా అజంగఢ్ జిల్లాలో మకాం వేసి, స్థానిక పరిస్థితులను అధిగమించి, నిందితుని కదలికలపై నిఘా పెట్టి, అత్యంత చాకచక్యంగా అతడిని అదుపులోకి తీసుకున్నారు. నవాబు పేట్ ఎస్సై అరుణ్ కుమార్ కుజిల్లా ఎస్పీ అభినందన:తెలిపారుఎంతో క్లిష్టమైన ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసిన నవాబ్‌పేట్ ఎస్ఐ అరుణ్ కుమార్ మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్ తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "రైతులకు జీవనాధారమైన కరెంట్‌ను అందించే ట్రాన్స్‌ఫార్మర్లను దొంగిలించి, వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న నేరస్థులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఎంత దూరంలో ఉన్నా, ఎంత కాలమైనా చట్టం నుండి తప్పించుకోలేరని ఈ అరెస్ట్ నిరూపిస్తోంది. ఈ ఆపరేషన్‌లో నవాబ్‌పేట్ పోలీసుల కృషి, అంకితభావం ప్రశంసనీయం," అని అన్నారు.నిందితునిపై నమోదైన కేసుల వివరాలు: వికారాబాద్ జిల్లాలో:నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్: 10కోట్‌పల్లి పోలీస్ స్టేషన్: 16మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్: 3ధరూర్ పోలీస్ స్టేషన్: 1బంట్వారం పోలీస్ స్టేషన్: 1 మొత్తం: 31 కేసులుఇతర జిల్లాలలో: ఇతనిపై వికారాబాద్ జిల్లాతో పాటు సంగారెడ్డి, సైబరాబాద్, నల్గొండ, నిజామాబాద్, సూర్యాపేట, మరియు మహబూబ్‌నగర్ జిల్లాలలో 300 లకు పైగా ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనం కేసులు నమోదై ఉన్నాయి.నిందితుడిని వికారాబాద్ కోర్టులో హాజరుపరచనున్నామని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ ముఠాలో ఉన్న ఇతరులకు



కూడా అరెస్టు చేయడం జరుగుతుంది అని జిల్లా ఎస్పీ వెల్లడించారు.ఇట్టి నిందితుడిని అరెస్టు చేయడం లో నవాబ్ పేట్ ఎస్ఐ అరుణ్ కుమార్ తో హెడ్ కానిస్టేబుల్ లు మైపాల్ రెడ్డి, బాస్కర్ రాథోడ్, పోలీస్ కానిస్టేబుల్ లు రమేశ్, నరేశ్ పాల్గొనడం జరిగింది.

## సుదీర్ఘకాలంగా తప్పించుకు తిరుగుతున్న అంతర్రాష్ట్ర ట్రాన్స్‌ఫార్మర్ల దొంగ అరెస్ట్ 30కి పైగా కేసులలో నిందితుడిని ఉత్తర ప్రదేశ్‌లో చాకచక్యంగా పట్టుకున్న నవాబ్‌పేట్ ఎస్ఐ అరుణ్ కుమార్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనం రిపోర్టర్: వికారాబాద్ జిల్లా పరిధిలోని నవాబుపేట్ ఎస్సై అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యలయం లో ఎస్ఐ అరుణ్ కుమార్ ని అభినందించిన జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి,ఐప్షిఎస్ వికారాబాద్ జిల్లాతో పాటు పలు పొరుగు జిల్లాలలో రైతులు మరియు విద్యుత్ శాఖకు తీవ్ర నష్టం కలిగిస్తూ, సంవత్సరాలుగా పోలీసులకు సవాలుగా మారిన అంతర్రాష్ట్ర ట్రాన్స్‌ఫార్మర్ల దొంగ నందులాల్ రాజ్ బార్‌ను నవాబ్‌పేట్ పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేశారు. 30కి పైగా ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనం కేసులలో నాన్-బెయిలబుల్ వారెంట్లు ( ఎన్ బి డబ్ల్యూ ఎస్) పెండింగ్‌లో ఉన్న ఇతడిని, వారం





రోజుల పాటు శ్రమించి ఉత్తర ప్రదేశ్‌లోని అతని స్వస్థలంలో అదుపులోకి తీసుకున్నారు.కేసు పూర్వాపరాలు మరియు నిందితుని నేర చరిత్ర: నిందితుడు నందులాల్ రాజ్ బార్ (వయస్సు 35, తండ్రి స్వామి చరణ్, వృత్తి: గ్యాస్ వెల్డింగ్, నివాసం: చెన్నై గ్రామం, బిలాదియా గుంజన్, అజంగఢ్ జిల్లా, ఉత్తర ప్రదేశ్) ఒక వ్యవస్థీకృత నేరస్థుడు. ఇతను తన గ్యాస్ వెల్డింగ్ వృత్తిని అడ్డుపెట్టుకుని, నిర్మానుష్య ప్రాంతాలలోని వ్యవసాయ క్షేత్రాల వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను లక్ష్యంగా చేసుకుంటాడు. అందులోని అత్యంత విలువైన కాపర్ వైరు మరియు ఆయిల్‌ను దొంగిలించి ఇతర రాష్ట్రాలలో అమ్మి సొమ్ము చేసుకుంటాడు.2020-21 సంవత్సరాలలో నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 10కి పైగా కేసులలో అరెస్ట్ అయి జైలుకు వెళ్ళాడు. అనంతరం బెయిల్‌పై బయటకు వచ్చి, వికారాబాద్ గౌరవ జె ఎఫ్ సి ఎం కోర్టులో జరుగుతున్న విచారణకు హాజరు కాకుండా పరారీలో ఉన్నాడు. దీంతో న్యాయస్థానం నిందితుడిపై నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేసి, తక్షణమే పట్టుకుని కోర్టు ముందు హాజరుపరచాలని పోలీసులను ఆదేశించింది.పోలీసుల ప్రత్యేక ఆపరేషన్: గౌరవ న్యాయస్థానం ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, పర్యవేక్షణలో, నవాబ్‌పేట్ ఎస్ఐ అరుణ్ కుమార్ మరియు వారి సిబ్బందితో ఒక ప్రత్యేక బృందం ఏర్పడింది. నిందితుడు ఉత్తర ప్రదేశ్‌లో ఉన్నట్లు పక్కా సమాచారం అందుకుని, అక్కడికి వెళ్ళారు. వారం రోజులకు పైగా అజంగఢ్ జిల్లాలో మకాం వేసి, స్థానిక పరిస్థితులను అధిగమించి, నిందితుని కదలికలపై నిఘా పెట్టి, అత్యంత చాకచక్యంగా అతడిని అదుపులోకి తీసుకున్నారు.జిల్లా ఎస్పీ అభినందన: ఎంతో క్లిష్టమైన ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసిన నవాబ్‌పేట్ ఎస్ఐ అరుణ్ కుమార్ మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "రైతులకు జీవనాధారమైన కరెంట్‌ను అందించే ట్రాన్స్‌ఫార్మర్లను దొంగిలించి, వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న నేరస్థులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఎంత దూరంలో ఉన్నా, ఎంత కాలమైనా చట్టం నుండి తప్పించుకోలేరని ఈ అరెస్ట్ నిరూపిస్తోంది. ఈ ఆపరేషన్‌లో నవాబ్‌పేట్ పోలీసుల కృషి, అంకితభావం ప్రశంసనీయం," అని అన్నారు.నిందితునిపై నమోదైన కేసుల వివరాలు: వికారాబాద్ జిల్లాలో:నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్: 10కోట్‌పల్లి పోలీస్ స్టేషన్: 16మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్: 3ధరూర్ పోలీస్ స్టేషన్: 1బంట్వారం పోలీస్ స్టేషన్: 10మొత్తం: 31 కేసులుఇతర జిల్లాలలో: ఇతనిపై వికారాబాద్ జిల్లాతో పాటు సంగారెడ్డి, సైబరాబాద్, నల్గొండ, నిజామాబాద్, సూర్యాపేట, మరియు మహబూబ్‌నగర్ జిల్లాలలో కూడా పలు ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనం కేసులు నమోదై ఉన్నాయి.నిందితుడిని వికారాబాద్ కోర్టులో హాజరుపరచనున్నామని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ ముఠాలో ఉన్న ఇతరులకు కూడా అరెస్టు చేయడం జరుగుతుంది అని జిల్లా ఎస్పీ వెల్లడించారు.

## రామంచలో ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న రైతులు...

### తమ పట్టా భూముల పక్కన ఇసుక తీస్తున్నారని అడ్డగింపు..

### తమ భూమి వాగులో కోతకు గురవుతుందని ఆవేదన...





చిగురుమామిడి( జన రిపోర్టర్ ):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామ శివారులోని మోయతుమ్మెద వాగు నుండి ఇసుక తరలిస్తుండడంతో గ్రామానికి చెందిన పలువురు రైతులు వారిని అడ్డుకున్నారు.వాగులో ఇసుక తీస్తుండగా నీళ్లు రావడంతో తమ పట్టా భూముల పక్కన ఇసుక తోడేస్తున్నారని,దీంతో తమ భూములు కోతకు గురవుతున్నాయని మాస్టిన్ కులస్తులు ఆవేదన వ్యక్తం చేస్తు ట్రాక్టర్లను అడ్డుకున్నారు.తమకు వాగుతో నష్టం జరుగుతుందని, తమ భూముల పక్కన ఇసుక తీయవద్దని ఎంత చెప్పినా ట్రాక్టర్ల యజమానులు వినకపోవడంతో తోవ్వాలో గుంతలు తీసి ఆపాల్సి వచ్చిందని రైతులు దర్శనం నల్గొండ,దర్శనం నరసింహులు పేర్కొన్నారు.తమ బతుకుదెరువు కోసం ప్రభుత్వం తమకు ఇచ్చిన దాదాపు ఆరు ఎకరాల భూమిలో మాస్టన్ కులస్తులం పంటలు పండించుకుని జీవిస్తున్నామని, ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వాగులో తోడాల్సిన ఇసుకను నీళ్లు వస్తున్నాయని తమ పట్టా భూముల పక్కన తీస్తున్నారని చెప్పారు.అధికారులు,పోలీస్ లు స్పందించి తమకు న్యాయం చేయాలని, తమ భూములు వాగులో కోతకు గురికాకుండా ట్రాక్టర్ యజమానులకు చెప్పాలని వారు కోరారు.

### వైయస్సార్ జిల్లా క్రికెట్ జట్టులో నలుగురు బాలికలు ఎంపిక

## -నందలూరు సబ్ సెంటర్లో ఉత్తమ శిక్షణ











నందలూరు, జూన్ 12, జనం రిపోర్టర్:మండలంలోని అరవపల్లిలోని జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన సి ఏ వై డి క్రికెట్ సబ్ సెంటర్ నుండి నలుగురు బాలికలు అండర్-15 వైయస్సార్ జిల్లా జట్టులో స్థానం సంపాదించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో క్రికెట్ సబ్ సెంటర్ ఏర్పాటు చేసినప్పటి నుంచి ఎంతోమంది బాలురు బాలికల కు వారి లోని ప్రతిభను గుర్తించి తమ శిక్షణ ఇవ్వడం ద్వారా వివిధ కేటగిరీల్లో జిల్లా, రాష్ట్రస్థాయిలో రాణిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఈ మధ్య జరిగిన అండర్ -15 ఎంపికలలో విభ ఎరుడైట్ స్కూల్ నందు విద్యనభ్యసిస్తున్న పూర్విజ, గిప్సిత, కేంద్రీయ విద్యాలయం రాజంపేట నందు విద్యనభ్యసిస్తున్న పర్షిత, యశస్విని లు ఎంపిక అయినట్లు తెలిపారు. కేంద్రీయ విద్యాలయం పి ఈ టి రాహుల్ వీరిలోని ప్రతిభను గుర్తించి ఉత్తమ శిక్షణ కోసం నందలూరులోని క్రికెట్ సబ్ సెంటర్ కు పంపించడం ఇక్కడ అత్యుత్తమ శిక్షణ పొందటం జిల్లా జట్టులో స్థానం సంపాదించడానికి దోహద పడిందన్నారు. జిల్లా జట్టులో స్థానం సంపాదించిన క్రీడాకారులను విభ ఎరుడైట్ స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ జయ భాస్కరరావు, పి ఈ టి రాహుల్, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ లు సి ఏ వై డి ప్రెసిడెంట్ భరత్ రెడ్డి, సెక్రటరీ రెడ్డి ప్రసాద్, డి సి ఓ ఖాజామైనుద్దీన్, మరియు కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ సెంటర్ ఇన్చార్జి కోచ్ గయాజ్, అసిస్టెంట్ కోచ్ ఫిరోజ్ ఖాన్ లోడి, విభిన్న ప్రతిభవంతుల భారత క్రికెట్ జట్టు కెప్టెన్ మరియు ఫిజికల్ ట్రైనర్ అలుచూరి శివకోటి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీ విత్తనాలు మంజూరు చేయాలి..!!

సబ్సిడీ పరికరాలు, పనిముట్లు పంపిణీ చేయాలి
మండల వ్యవసాయ అధికారి కి వినతిపత్రం అందించిన
.!! రైతు సంఘం అధ్యక్షులు జగన్ రెడ్డి..!!బిఆర్ఎస్
మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం శాంతి కుమార్..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి: జూన్ 12 (జనం రిపోర్టర్) వికారాబాద్ జిల్లా పరిధిలోనినవబుపేట్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నవబుపేట్ మండల రైతు సంఘం అధ్యక్షులు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో నవబుపేట్ మండల వ్యవసాయ శాఖ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా రైతు సంఘం అధ్యక్షులు జగన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు సబ్సిడీ విత్తనాలు మంజూరు చేయాలని అదేవిధంగా సబ్సిడీ పరికరాలు, పనిముట్లు పంపిణీ చేయాలని రైతులకు రైతు భరోసా కింద నిధులు మంజూరు చేయాలని ముఖ్యంగా ఈ వానాకాలంలో రైతులు వేసుకునే పంటలకు సంబంధించిన కల్తీ విత్తనాలు లేకుండా చూడాలని కల్తీ విత్తనాలను అరికట్టాలని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం శాంతి కుమార్, రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేశం మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## సన్న బియ్యముతో విద్యార్ధులకు భోజనం...



చాట్రాయి,జనం రిపోర్టర్:ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం చాట్రాయి మండలం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మధ్యాహ్న భోజన పథకానికి ఇచ్చిన సన్న బియ్యము నాణ్యత, ఆహారం యొక్క రుచిని పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగిందని చాట్రాయి మండల విద్యాశాఖ అధికారి వి ఎస్ వి



బ్రహ్మచారి తెలియజేశారు . జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సి.గుడుపాడు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఏ .బక్కయ్య తో కలిసి వంట కార్మికులకు తగు సూచనలు చేయడమైనది. బియ్యం కడిగేటప్పుడు ఉప్పును కూడా ఉపయోగించి పలుమార్లు కడిగి సంతృప్తి చెందిన తర్వాతనే అన్నము ఉడికించాలనికోరడమైనది. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నరసింహారావు రావుపాలెం ఆర్ఐ .శ్రీనివాసరావు ,ప్రధానోపాధ్యాయులు పిల్లి. జయరాజ్ తో కలిసి బియ్యం నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగినది. చాట్రాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు డి. కృష్ణయ్య తో కలిసి వండిన ఆహారాన్ని పరిశీలించి నాణ్యతను పరిశీలించి రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగినది.

## సర్వీస్ ఇవ్వని ఈ వి బైక్ సెంటర్లు




వరంగల్ జనం రిపోర్టర్:ఈ వి కంపెనీ డీలర్స్ వినియోగదారులకు మాయమాటలు చెప్పి ఈవీ బైక్స్ అంట పెట్టడం జరుగుతుంది. వినీయో గదారులకు ఏదైనా సమస్య వస్తే సర్వీస్ పాయింట్లు లేకపోవడం గమనార్హం. వినియోగదారులు ఇబ్బంది పడకుండా ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టి వారి యొక్క కంపెనీలకు అనుమతులు ఇవ్వకుండా చూసుకోవాలి అని కోరుకుంటున్నారు. నెలలు గడుస్తున్నా కూడా రాని నెంబర్లు ఇబ్బంది పడుతున్న వినియోగదారులు దీనిపై అధికారులు దృష్టి సారించి ఇలాంటి కంపెనీలపై చర్యలు చేపట్టాల్సిందిగా కోరడం జరుగుతుంది.

## అభివృద్ధి పేరే చంద్రబాబునియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన సందర్భంగా ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ రాజా



ఏలేశ్వరం, జూన్ 12, (జనం రిపోర్టర్ ):-ప్రతిపాడు నియోజక వర్గం,ఏలేశ్వరం మండలంలో ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ అనేక అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. ఎర్రవరం గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సత్య ప్రభ రాజా ఆలయం ఎదుట మండల ప్రజాప్రషద్ నిధులైన 20 లక్షల రూపాయలతో చేస్తున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం తిరుమాలి అడ్డ రోడ్డు నుండి తిరుమాలి గ్రామం వరకు 78 లక్షల రూపాయలతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.అనంతరం లింగంపర్తి గ్రామంలో, నాబార్డ్ నిధులతో



నిర్మించనున్న లింగంపర్తి నుండి తిమ్మాపురం రహదారికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన గోసాలను ప్రారంభించారు. రుద్రవరంలో లక్షల రూపాయలతో మరియు సిరిపురంలో పది లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్లకు కొబ్బరికాయ కొట్టి, శంకుస్థాపన చేశారు.సిరిపురంలో గోశాలను కూడా ప్రారంభించి గోసాల లో ఉన్న పశువులకు ఆహారం అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంటేనే అభివృద్ధి అని, ఈ ఒక్కరోజే పది కోట్ల రూపాయలు నిధులతో వివిధ అభివృద్ధి పనులను నియోజకవర్గంలో ప్రారంభించడం జరిగిందని అన్నారు.భవిష్యత్తులో నియోజవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమాలలో కూటమి నాయకులతోపాటు, మీడియా ప్రతినిధులు , అభిమానులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చాడ శోభ మృతదేహంపై ఎర్ర జెండా కప్పుతున్న సీపీఐ నేతలు చాడ వెంకటరెడ్డి, మర్రి వెంకటస్వామి,మంద పవన్,పంజాల శ్రీనివాస్.

### పాడే మోసిన నేతలు చాడ,మర్రి.



చిగురుమామిడి( జనం రిపోర్టర్ ):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం, మాజీ ఎంపీటీసీ చాడ శోభ అనారోగ్యంతో మృతి చెందడం సిపిఐ పార్టీకి వారి కుటుంబానికి తీరనిలోటని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పేర్కొన్నారు. గురువారం చాడ శోభ అనారోగ్యంతో కరీంనగర్ లోని అపోలో రిచ్ హాస్పిటల్ లో మృతి చెందడంతో స్వగ్రామం రేకొండలో జరిగిన అంత్యక్రియల్లో వెంకటరెడ్డి పాల్గొని ఆమె మృతదేహనికి పూలమాల వేసి నివాళులర్పించారు, సిపిఐ మండల నాయకత్వం శోభ మృతదేహంపై ,పార్టీ జెండా కప్పి నివాళు లర్పించారు.గ్రామ ఎంపీటీసీగా ప్రజలకుసేవలందించిన శోభ మృతదేహాన్ని కడసారి వీడ్కోలు చెప్పడానికి పెద్ద ఎత్తున హాజరైన గ్రామస్తులు కన్నీరు మున్నిరయ్యారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ చాడ శోభ మంచి మనసున్న మానవత్వం గల వ్యక్తి అని, గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా ఆదుకునే మనస్తత్వం గలదని, ఆమె భర్త ప్రభాకర్ రెడ్డి చిగురుమామిడి మండల పరిషత్ అధ్యక్షులుగా, సిపిఐ జిల్లా నాయకునిగా పనిచేశారని,ఆయన అడుగుజాడల్లో నడుస్తూ గ్రామ ప్రజలకు,పేదలకు అండగా నిలిచిందని, ప్రజలకు మరింత ప్రజాసేవ చేయడానికి 2019లో



జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయిందని, అయినప్పటికీ మొక్కవోని ధైర్యంతో 2020లో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి గ్రామ అభివృద్ధికి కృషి చేశారని, పార్టీ బలోపేతం కోసం గ్రామంలో, మండలంలో వారి కుటుంబం అంతా పనిచేస్తుందని, అలాంటి నాయకురాలు అనారోగ్యంతో గత కొంతకాలంగా బాధపడుతూ మృతి చెందడం అత్యంత బాధాకరమని వారి మరణం పార్టీకి,వారి కుటుంబానికి తీరని లోటు అని, ఆమె మృతి పట్ల సిపిఐ తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ శోభా ఆశయాలను లక్ష్యాలను ముందుకు తీసుకెళ్ల వలసిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందని వెంకటరెడ్డి తెలిపారు. నివాళులు అర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నవారిలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి,సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి, బోయిని అశోక్, గూడెం లక్ష్మి,కసిరెడ్డి సురేందర్ రెడ్డి, కొయ్యడ సృజన్ కుమార్, కరీంనగర్,సిద్దిపేట జిల్లాల సీపీఐ కౌన్సిల్ సభ్యులు బూడిద సదాశివ,అందె చిన్నస్వామి, కాంతాల శ్రీనివాస్ రెడ్డి,బోయిని సర్దార్ వల్లభాయ్ పటేల్,మావురపు రాజు తేరాల సత్యనారాయణ,పైడిపల్లి రాజు,రాజు, బోనగిరి మహేందర్,యెడల వనేష్,కొమ్ముల భాస్కర్ ,జేరిపోతుల జనార్ధన్,కొయ్యడ కొమురయ్య, మాజీ మండల కార్యదర్శి ఎనగందుల రాజయ్య,మాజీ సర్పంచ్ లు గోలి బాపురెడ్డి, కోమటిరెడ్డి జయపాల్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ ముద్రకోల రాజయ్య, జర్నలిస్టులు నమస్తే తెలంగాణ విలేకరి ప్రకాష్, మన తెలంగాణ విలేఖరి పత్తేమ్ రమేష్, ఆంధ్రప్రభ విలేకరి రఘునాథరెడ్డి , మైత్రి ఛానల్ విలేకరి జీడి నగేష్,మాజీ ఎంపీటీసీ పరకాల కొండయ్య, రాజేశ్వర్ రెడ్డి తో పాటు వివిధ గ్రామాల కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జీవితమే ఒక నాటకం అందులోని పాత్రులు మహాద్భుతం నాటక రచయిత కట్టా వెంకటేశ్వరరావు



ఏలేశ్వరం, జూన్ 12,( జనం రిపోర్టర్ ):- సమాజంలోని రుగ్మతలను రూపుమాపడానికి నాటకం ఎంతో తోడ్పడుతుందని రచయిత కట్టా వెంకటేశ్వరరావు అన్నారు.కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం తిరుమాలి గ్రామంలో శ్రీశ్రీశ్రీ నేరేళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా ప్రదర్శించిన పలు నాటకాలు మంచి సందేశాలు ఇచ్చాయి. 11/6/25 బుధవారం రాత్రి ప్రదర్శించిన "ఇగో"నాటకం తండ్రి కూతుళ్ళ అనుబంధం తెలుపుతూ , పెద్దవాళ్లకు చెప్పకుండా లేచిపోయి, పెళ్లి చేసుకుంటున్న వాళ్ల జీవితాలు ,ఆ తండ్రి పడే ఆవేదన అలాంటి సన్నివేశాలతో అత్యంత సందేశాత్మకంగా ప్రదర్శించిన తీరు ప్రేక్షకులను ఆకర్షించింది. ఈ నాటకం అదే గ్రామానికి చెందిన నటుడు కట్టా వెంకటేశ్వరరావు అలియాస్ శ్రీను రచించి, దర్శకత్వ వహించారు. ఓలేటి చంటి బాబు , మాగాపు శ్రీనివాస్, కట్టా శ్రీనివాస్, కట్టా పండు, మరియు కుమారి సుజాత కలిసి నటించారు. ఈ నాటకం సూతి అప్పలరాజు ఆధ్వర్యంలో సి ఎన్ ఆర్ ఆర్ట్స్ చదవాల రాజా సమర్పణలో, కోలా ఎర్రబాబు నిర్మాతగా వ్యవహరించారు. ఇలాంటి నాటకాలు ప్రతి సంవత్సరం ప్రదర్శించేందుకు మా సి ఎన్ ఆర్ ఆర్ట్స్ ఎప్పుడు తోడుగా ఉంటుందని చందువోలు రాజా అన్నారు. ఇగో లాంటి మంచి కథను అందించిన రచయిత , దర్శకుడు కట్టా వెంకటేశ్వరరావు అలియాస్ శ్రీను ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి నాటక ప్రదర్శనలు కు సహాయ సహకారాలు అందించిన ఉత్సవ కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## విజయోత్సవ ర్యాలీ ఎన్డీఏ కూటమి నాయకులు ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా ఆధ్వర్యంలో



ఏలేశ్వరం, జూన్ 12,( జనం రిపోర్టర్ ):-కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం, ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈరోజు ప్రత్తిపాడు మండలం పెద్ద శంకర్లపూడి టిడిపి కార్యాలయం నుండి శంఖ వరం మండలం అన్నవరం గ్రామం వరకూ ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ప్రత్తిపాడు మండలం పెద్ద శంకర్లపూడి లో ప్రారంభమైన ఈ ర్యాలీ లంపగలోవ , ఉత్తరకంచి, ఒమ్మంగి, శరభ వరం, గజ్జన పూడి , చింతలూరు, వెంకటనగరం, యు. జె పురం, శంఖ వరం మండలం కొంతంగి,కొత్తూరు, నెల్లిపూడి, కత్తిపూడి గ్రామాల మీదుగా అన్నవరం చేరుకొన్నారు.. ర్యాలీ లో అన్ని గ్రామాల్లో ప్రజలు సత్య ప్రభ రాజా కు పూలు చల్లుతూ, గజ మాలలు వేస్తూ ,హారతులు ఇస్తూ



జేజేలు పలుకుతూ ఘన స్వాగతం పలికారు. సుమారు ఐదు గంటల పాటు కొనసాగిన ఈ యాత్ర అన్నవరంలో సత్యనారాయణ స్వామి పాదాల చెంత ముగిసింది. అనంతరం ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు. రాష్ట్రంలో అరాచక పాలనకు స్వస్తి చెప్పి ప్రజాస్వామ్య పాలనకు స్వాగతం పలికి ఏడాది అవుతున్న సందర్భంగా ఈ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు.. నియోజకవర్గంలో ఇప్పటికే 40 కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి పనులను నిర్వహించడం జరిగిందని సత్యప్రభ రాజా అన్నారు. మరో 10 కోట్ల రూపాయలతో ప్రస్తుతం అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. బీటీ రోడ్లు సిసి రోడ్లు అంగన్వాడి భవనాలు వసతి గృహాలు ఇలా అనేక రకాల అభివృద్ధి పనులు నియోజకవర్గంలో వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వికసిత భారత్ సంకల్పయాత్ర



ఏలేశ్వరం,జూన్12( జనం రిపోర్టర్):-ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్విని చేసుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ కే ఎల్ ప్రసాద్ పిలుపునిచ్చారు.ఈ మేరకు మండలంలోనిసిరిపురం గ్రామ రైతు సేవా కేంద్రం నందు వ్యవసాయ అనుబంధ రంగాల ఆధ్వర్యంలో వికశిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం కలవచర్ల ( ఐ సి ఏ ఆర్-ఎన్ ఐ ఆర్ సి ఏ)నుండి శాస్త్రవేత్తలు డా.ఎల్.కె.ప్రసాద్ హెడ్ డివిజన్ ఆఫ్ పోస్ట్ హార్వెస్ట్ మేనేజ్మెంట్ మరియు డా.బి.నాగేశ్వరరెడ్డి ఎస్ ఎం ఎస్ (ఎల్ పి ఎం) వారు ముఖ్య అతిధులుగా విచ్చేశారు.ఈ సందర్భంగా డా.ఎల్.కె.ప్రసాద్ రైతులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా లభిస్తున్న పలు రకాల పథకాల కోసం వివరించారు.అందులో భాగంగా భూసార పరీక్షలు చేయించుకోవడం వల్ల కలిగే లాభాల గూర్చి వివరించారు.అనంతరం రైతులకు భూసార పరీక్ష పత్రాలను అందజేశారు.రైతులు వరిలో సన్న రకాలను వేసుకోవడం ద్వారా అధిక లాభాలతో పాటు మార్కెటింగ్ సులభతరం అవుతుంది అని తెలిపారు.శాస్త్రవేత్త డా.బి.నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ ద్వారా ప్రభుత్వం అందచేస్తున్న పథకాల గూర్చి వివరించారు.మండల వ్యవసాయ అధికారి బి.జ్యోతి మాట్లాడుతూ రైతులు అందరూ ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపి ఆరోగ్యాలను కాపాడుకోవాలని తెలిపారు. వేసవి కాలంలో నేల ఖాళీగా ఉంచకుండా పచ్చిరొట్టగా పి ఎం డి ఎస్ (32 రకాలు) విత్తనాలు వేసి నేల సారాన్ని పెంచుకోవడం ద్వారా మంచి నాణ్యమైన దిగుబడులను పొందవచ్చునారు.వ్యవసాయాన్ని మరింత సాంకేతికత వైపు తీసుకు వెల్లేలా డ్రోన్ ను వినియోగించి ద్రవరూప ఎరువులు (నానో యూరియా,నానో డి.ఎ.పి) స్ప్రేయింగ్ చేయడం ద్వారా సమయంతో పాటు కూలి ఖర్చులను,ఎరువుల ఖర్చులను కూడా చాలా వరకు తగ్గించవచ్చు అన్నారు.ఇన్సూరెన్స్ ఏజెంట్స్ శివ, రమేష్ లు మాట్లాడుతూ ప్రీమియం చెల్లించడం ద్వారా కలిగే ప్రయోజనాలు గురించి క్షుణ్ణంగా వివరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పీతల నూకరాజు,గ్రామ ఉప సర్పంచ్ మజ్జూరి రామలింగేశ్వరరావు,గ్రామ రెవెన్యూ అధికారి కొట్టేటి చంటిబాబు, ఇఫ్కో డ్రోన్ స్ప్రేయింగ్ ప్రొపరేటర్ డి.వి.వెంకటేశ్వర్లు, అన్ని గ్రామాల వ్యవసాయ,ఉద్యానవన సహాయకులు,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,సచివాలయ సిబ్బంది,గ్రామ పెద్దలు, రైతులు అధిక మొత్తంలో పాల్గొనడం జరిగింది.

## శంకర్‌పల్లి పిఎం తెలంగాణ మోడల్ స్కూల్ లో బడిబాట కార్యక్రమం విజయవంతం విద్యార్థులకు నోటు పుస్తకాలు, యూనిఫాం పంపిణీ



శంకర్‌పల్లి: జూన్ 12: (జనం న్యూస్): ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు కల్పిస్తున్నామని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మోడల్ స్కూల్స్ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్, శంకర్‌పల్లి మండల విద్యాధికారి అక్బర్, మున్సిపల్ కమిషనర్ యోగేష్ అన్నారు. ఈ సందర్భంగా బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం శంకర్‌పల్లి పట్టణ పరిధిలోని పీఎం తెలంగాణ మోడల్ స్కూల్ లో విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ రీ ఓపెన్ రోజున డిప్యూటీ డైరెక్టర్, ఎంఈఓ, కమిషనర్ పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణితో కలిసి నోటు పుస్తకాలు, యూనిఫాయూనిఫామ్ లను అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందంతో పాఠశాల అభివృద్ధిపై చర్చించారు. అనంతరం డిప్యూటీ డైరెక్టర్, కమిషనర్, ఎంఈఓ మాట్లాడుతూ సర్కారు బడుల్లో నాణ్యమైన విద్యను బోధించే టాలెంటెడ్ ఉపాధ్యాయులు ఉంటారన్నారు. డిప్యూటీ డైరెక్టర్ ఉపాధ్యాయులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులుకల్పిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించడం ద్వారనే మంచి విద్య అందుతుందన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు తమ తల్లిదండ్రులు మొబైల్ ఫోన్ లను




ఇవ్వరాదని సూచించారు. విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆమె కోరారు. విద్యార్థులకు ఆత్మవిశ్వాసం ఉండాలని, అతివిశ్వాసం ఉండకూడదని సూచించారు. అతివిశ్వాసం పొరపాట్లకు దారితీస్తుందని గుర్తుచేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకుసాగితే విజయం దగ్గరవుతుందని పేర్కొన్నారు. మంచిని అలవాటు చేసుకొంటే జీవితంలో ఎంతో ఉపయోగడపడుతుందని చెప్పారు. బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్ పర్సన్ తదితరులు పాల్గొన్నారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
జనరల్ న్యూస్
శుక్రవారం - 13 - జూన్ - 2025

# అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ దిగ్భ్రాంతి...




రామగుండం:జనం రిపోర్టర్:రామగుండం:జూన్ 12. గుజరాత్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదంపై రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్తున్న విమానం జనావాసాలపై కుప్పకూలిన ఘటన తన హృదయాన్నికలిచివేసిందన్నారు. విమాన ప్రమాదంలో ప్రయాణికులు, స్థానికులు, మెడికోలు మరణించడం అత్యంత దురదృష్టకరం అన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ విషాదాన్ని భరించే శక్తి బాధిత కుటుంబాలకు లభించాలని ప్రార్థించారు. చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఉల్లంపల్లి పాలకేంద్రంలో ముగ్గురు డైరెక్టర్లు ఎన్నిక..

## కొత్త తిరుపతి,జెరిపోతుల సింగరయ్య,కానవేని తిరుపతి ఎన్నిక..



చిగురుమామిడి( జనం రిపోర్టర్ ):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలోని కరీంనగర్ డెయిరీలో గురువారం ముగ్గురు డైరెక్టర్లను ఎన్నుకున్నట్లు రూట్ సూపర్ వైజర్ సీతా రవి,పాలకేంద్రం అధ్యక్షులు పత్తెం రవీందర్ తెలిపారు.డైరెక్టర్ లుగా కొత్త తిరుపతి,జేరిపోతుల సింగరయ్య,కానవేణి తిరుపతిలను ఎన్నుకున్నట్లు చెప్పారు.పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే ధ్యేయంగా కరీంనగర్ డెయిరీ నిరంతరం పనిచేస్తుందని,రైతులు వ్యవసాయంతోపాటు పాడి పరిశ్రమను పెంపొందించుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని రూట్ సూపర్వైజర్ రవి పిలుపునిచ్చారు.ఐక్యమత్యంతో పాల కేంద్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాల కేంద్రం అధ్యక్షులు రవీందర్, డైరెక్టర్లు సుదగొని రాజు, పత్తెం సమ్మయ్య, పత్తెం సమ్మయ్య, కానవేని హమ్మయ్య,మొగిలి,కానవేణి మల్లయ్య,పాలకేంద్రం కార్యదర్శి కోల ప్రభాకర్,టెస్టర్ పత్తెం అనిల్,పాల ఉత్పత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రుదయ విదారకమైన ఘటన

జనం రిపోర్టర్:అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన దుర్ఘటన చాలా హృదయవిదారకమైనది. ఈ దుర్ఘటనలో ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలు కోల్పోవడం తీరని విషాదకరం.ఈ విమానం మెడికల్ కాలేజ్ హాస్టల్‌పై కూలిపోవడం.. ఈ దుర్ఘటనలో విద్యార్థుల ప్రాణాలు పోవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. హృదయవిధారకర ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారందరికీ బాధాతప్త హృదయంతో నివాళులు అర్పిస్తున్నాను. వారి కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను.

## జిల్లాను బాల కార్మిక రహిత ప్రాంతంగా మార్చాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ

బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి, జిల్లాను బాల కార్మిక రహిత ప్రాంతంగా మార్చే దిశగా పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ అన్నారు. గురువారం ఐడీఓసీ తమ ఛాంబర్ నందు ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బాల కార్మిక వ్యవస్థ నిర్మలనకు జిల్లా కార్మిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బాలలకు ఉజ్వల భవిష్యత్తు కల్పించడం మనందరి బాధ్యత అన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా బాలలు కార్మికులుగా మారుతున్నారని, అటువంటి వారిని గుర్తించి పాఠశాలల్లో చేర్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. చట్టానికి వ్యతిరేకంగా బాలలను పనిలో చేర్పించుకుంటే శిక్ష తప్పదన్నారు. బాల్యాన్ని పరిరక్షించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాలని, సంబంధిత శాఖలు, యంత్రాంగాలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సునంద, డి సి పి ఓ నరసింహులు, ఆర్.డి.ఎస్. ఎన్జీవో లు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల జోలికి వస్తే ఊరుకోం.

## -మాజీ మున్సిపల్ చైర్మన్ కాంతయ్య.

బీఆర్ఎస్ నాయకుల జోలికి వస్తే ఊరుకోమని మాజీ మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య అన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ నివాసంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని ఉత్కూర్ చౌరస్తా, పాత బస్టాండ్ సమీపంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు విజిత్ రావు జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ ఫ్లెక్సీలను బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తొలగించి వాటి స్థానంలో కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీ లను ఏర్పాటు చేశారన్నారు. మేం ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు మీ ఫ్లెక్సీ లు తొలగించామా? అని ప్రశ్నించారు. మున్సిపల్ అధికారులు ఈ ఫ్లెక్సీ లను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిబంధనలు అతిక్రమించి కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆగడాలను సహించేది లేదన్నారు. బీఆర్ఎస్ నాయకుల జోలికి వస్తే మర్యాదగా ఉండదని ఆయన హెచ్చరించారు. అనంతరం బి ఆర్ ఎస్ నాయకులు నిరసన తెలిపి స్థానిక పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇస్తున్నట్లు వివరించారు. తమ ఫ్లెక్సీలను తొలగించి నష్టం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు మీడియా ద్వారా తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పొడేటి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు పాదం శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ శాతరాజు రాజన్న, మైనార్టీ నాయకులు షేక్ చాంద్, శంకర్రావు, గడికొప్పుల సతీష్, పెట్టం తిరుపతి, చుంచు తిరుపతి, గోల్కొండ సత్తయ్య, జిన్ని వెంకటేష్, షాబు, ముత్తే తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## హర్యానా రాష్ట్ర గవర్నర్

## బండారు దత్తాత్రేయలు ను కలిసిన నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి

నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ఎస్సీ ఎస్టీ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ మెంబర్ అయినా డాక్టర్ మల్లు రవి ఎస్సీ ఎస్టీ పార్లమెంటరీ సమావేశాల లో భాగంగా హర్యానా రాష్ట్ర పర్యటనకు వెళ్లడం జరిగింది అందులో భాగంగా ఆ రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ రాష్ట్ర పరిస్థితులను అలాగే హర్యానా రాష్ట్రం ఒకరికొకరు విచారించుకోవడం అనంతరం హర్యానా గవర్నర్ దత్తాత్రేయ ఆటోబయోగ్రఫీ ప్రజలే కదా నా ఆత్మకథ పుస్తకాన్ని మల్లు రవి కి అందజేసినట్లు ఆయన ఒక ప్రకటనలు తెలిపారు

# విద్యార్థుల భవిష్యత్తుకు కాంగ్రెస్ భరోసా

: తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తుకు కాంగ్రెస్ ప్రభుత్వం భరోసానిస్తుందని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు గురువారం బడిబాట కార్యక్రమంలో భాగంగా మిడ్జిల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్‌లు, నోటు పుస్తకాలను ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పంపిణీ చేశారు.అనంతరం మహిళా సమైక్య కార్యాలయంలో గ్రామీణ స్వరాజ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత మహిళల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు వడ్డీ లేని రుణాలను అందజేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు మహిళలకు ఎన్నికలలో ఇచ్చినటువంటి ఉచిత బస్సు హామీని

# టియుసిఐ రాష్ట్ర ప్రథమ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ....

# భవిష్యత్తు పోరాటాల రూపకల్పన కోసమే మహాసభలు....




రామగుండంజనం రిపోర్టర్:రామగుండం:జూన్ 12.గురువారం 8వ. కాలనీలో టియుసిఐ జిల్లా కార్యవర్గ సమావేశం ఈ సమావేశంలో టియుసిఐ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ ) రాష్ట్ర ప్రథమమహాసభ జూన్ 21, 22 తేదీలో నిజామాబాదు లో జరుగుతున్నాయి ఈ సభలను జయప్రదం చేయాలని, టియుసిఐ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు తోకల రమేష్, కార్యదర్శి ఈసపెల్లి రాజేందర్, పిలుపునిచ్చారు. రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది అనంతరం టియుసిఐ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడి తోకల రమేష్, కార్యదర్శి ఈసంపల్లి రాజేందర్ మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలు కార్మికుల శ్రమను గుర్తిస్తూ, వారికి పనికి తగ్గ వేతనం, సమాజంలో గౌరవం ఇస్తున్నాయి. కానీ మనదేశంలో కార్మికుల శ్రమకు గుర్తింపు లేకపోగా అడుగడుగునా అవమానాలే. శ్రమకు తగ్గ ఫలితం అటుంచి, కనీస వేతనాల ఊసు కూడా లేదు. ముఖ్యంగా గత 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వ పాలనలో కార్మికుల జీవన ప్రమాణాలు మరింత దిగజారాయి. బీజేపీ నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నది. కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని నిలబెట్టుకోలేదు. పైగా వున్న ఉద్యోగాలను తొలగిస్తున్నది. ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అమ్మేస్తున్నది. కార్మికులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రతను దూరం చేస్తున్నది. కార్మికుల హక్కులను అడుగడుగునా కాలరాస్తున్నది. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను హరించివేస్తున్నది. కార్పొరేట్ కంపెనీలకు అనుకూలమైన చట్టాలు తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నది. అందులో భాగంగానే దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి, కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను తెచ్చి అమలు చేయాలని చూస్తున్నది. కార్మికుల 8 గంటల పని విధానం రద్దుచేసి, 12 గంటల పని విధానాన్ని తీసుకొచ్చి, కార్మికులతో వెట్టిచాకిరి చేయించే కుట్రలు చేస్తున్నది. మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను బీజేపీ పాలిత రాష్ట్రాల్లో యదేచ్చగా అమలు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత కేసిఆర్ ప్రభుత్వం, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం అటు ఇటుగా కేంద్ర ప్రభుత్వ వైఖరినే అవలంబిస్తున్నాయి. కార్మికుల శ్రేయస్సును పట్టించుకోవడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాల్సిన బాధ్యత ప్రధానంగా కార్మికవర్గం పైనే ఉన్నది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో, ముఖ్యంగా మన జిల్లాలో సింగరేణి ఎన్ టి పి సి ,ఆర్ ఎఫ్ సి ఎల్ మున్సిపల్, గ్రామపంచాయతీ కేజీబీవీ, మోడల్ స్కూల్, మిషన్ భగీరథ, భవన నిర్మాణ, ఆటో, మోటార్ మరియు ఇతర రంగాలు కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం, వేతనాల పెంపు, ఉద్యోగ ఆరోగ్య భద్రత కోసం కార్మిక వర్గం రాజీలేని పోరాటాలు చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టి యు సి ఐ పెద్దపెల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు పుల్లూరి నాగభూషణం, గొల్లపల్లి చంద్రయ్య, ఆడెపు శంకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కలువలరాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# భారతి చట్టంతో రైతుల భూ పరిష్కారం

## - జిల్లా అదునపు కలెక్టర్ లక్ష్మి నారాయణ.

భారతి చట్టంతో రైతుల భూ సమస్యలను పరిష్కార మవుతాయని జిల్లా అదునపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు. గురువారం ధరూర్ మండలంలోని చింతరేవుల గ్రామంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భూములపై రైతులకు పూర్తి హక్కులను కల్పించేందుకు ప్రభుత్వం ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. అన్ని రకాల భూ సమస్యలకు భూ భారతి చట్టం పరిష్కారం చూపుతుందన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం వరకు కొనసాగుతుందని తెలిపారు. రైతులు తమ భూ సమస్యల వివరాలతో సంబంధిత ఫారాలను నింపి సమర్పించాలని సూచించారు. అధికారులు ప్రతిరోజూ దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి అప్డేట్ చేయాలనీ ఆదేశించారు. ఫారాల స్వీకరణ నుండి ఆన్‌లైన్ నమోదు వరకు ప్రతి దశలో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలనీ, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలనీ ఆదేశించారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని, భూ సమస్యలు పరిష్కరించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాయితీలో జీలుగా విత్తనాలు పంపిణి....

## జీలుగ విత్తనాలు పంపిణీ చేస్తున్న జిల్లా అధికారి కల్పన...

బెల్లంపల్లి నియోజకవర్గ కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేంద్రంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని కల్పన రైతులకు రాయితీలో జీలుగా విత్తనాలను గురువారం పంపిణీ చేశారు.సహకార సంఘం ఛైర్మెన్ చింతం స్వామితో కలిసి జిల్లా వ్యవసాయశాఖ అధికారిని జీలుగా విత్తనాల పంపిణి కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు బెల్లంపల్లి మండలానికి 333జీలుగా విత్తనాలు వచ్చాయని,30కెజీల బస్తా ధర 2138రూపాయలు అని,ఈ ధర సబ్సిడీ ధర అని,వరి వేసే రైతులు జీలుగా వేసుకోవాలని,ఒక బస్తా 2,3ఎకరాలకు వేసుకోవచ్చని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండలం వ్యవసాయ అధికారి ప్రేం కుమార్,ఎఈఓలు శ్రీనివాస్,తిరుపతి,పాక్స్ సిఈఓ వెంకటస్వామి,పలువురు రైతులు ఉన్నారు.

## రైతు నూ రాజు ను చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

### ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత

### కాంగ్రెస్ ప్రభుత్వానిది జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

తెలంగాణ రాష్ట్రంలోరైతును రాజును చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తుందని రైతుల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు గురువారం మిడ్జిల్ మండల కేంద్రంలో హకా ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం ను ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వాల వల్ల రైతులు చాలా వెనుకబడిపోయారని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుకు రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు యువకులకు రాజీవ్ యువ వికాసం పథకాలను ప్రవేశపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేస్తుందని ఆయన అన్నారు గత ప్రభుత్వంలో రైతులు చాలా వెనుకబడిపోయారని రైతులను నట్టేట ముంచింది టిఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆయన అన్నారు రైతులు పండించిన పంటకు మద్దతు ధరను కల్పిస్తూ పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తూ రైతుకు బాసటగా నిలుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి రబ్బాని తాసిల్దార్ రాజు ఎంపీడీవో గీతాంజలి మాజీ ఎంపీటీసీ గౌస్ మాజీ సర్పంచ్ శారద వెంకటయ్య రామ్ గౌడ్ జాంగిర్ మల్లికార్జున్ రెడ్డి ఉస్మాన్ పర్వతాలు జహీర్ లక్ష్మారెడ్డి నరేందర్ రెడ్డి నరసింహ లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నాణ్యమైన విద్య ప్రభుత్వ బడిలోనే సాధ్యం

### - మండల విద్యాధికారి నర్సింగ్ రావు.

### - విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేత.

తాండూర్: నాణ్యమైన విద్య ప్రభుత్వ బడిలోనే సాధ్యమని మండల విద్యాధికారి నర్సింగ్ రావు పేర్కొన్నారు. గురువారంపాఠశాలలు పునః ప్రారంభం సందర్భంగా విద్యార్థులందరికీ, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్ లు, ఒక్కోజత ఏకరూప దుస్తులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యుల సమక్షంలో విద్యార్థులందరికీ ఎంఈఓ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రులందరు గ్రహించాల్సిన విషయం.. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, నాణ్యమైన విద్యను ప్రభుత్వ పాఠశాలలో అందించే బాధ్యత మాది అని భరోసనిచ్చారు.ప్రభుత్వ బడులపై తల్లిదండ్రులు భరోసా కలిగి ఉండాలని, విద్యార్థులకు అన్ని రకాలైన మౌలిక వసతులు ప్రభుత్వ పాఠశాలలో కల్పించబడతాయని ఆయన తెలిపారు.పిల్లలకు నాణ్యమైన విద్య అందించడానికి ఉపాధ్యాయులందరూ కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ, ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, విద్యార్థులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన బస్ పాస్ చార్జీలను వెంటనే తగ్గించాలి...

## మాట్లాడుతున్న ఎబివిపి నాయకులు కార్తికేయ.

మంచిర్యాల రాష్ట్రంలో కల్లబొల్లి మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను మోసం చేయడమే ఎజెండాగా పెట్టుకుందని ఎబివిపి పట్టణ కార్యదర్శి కార్తికేయ ఆరోపించారు.గురువారం ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల బస్ పాస్ చార్జీలు,అదేవిధంగా బస్ చార్జీలను పెంచి సామాన్య విద్యార్థులపై ఆర్థిక భారం మోపి తీవ్ర మనోవేదనకు గురిచేస్తుందని అన్నారు.ప్రభుత్వం విద్యార్థుల సౌకర్యార్థం బస్సులను పెంచే ఆలోచన చేయాలి కానీ ఇలా బస్ పాస్ చార్జీల పెంపు పేరుతో బస్సులలో రద్దీని తగ్గించడమనేది ప్రభుత్వ అనాలోచిత విధానానికి నిదర్శనం అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పల్లెలు,పట్టణ మారుమూల ప్రాంతాల నుండి వేలాది మంది విద్యార్థులు బస్సులలో ప్రయాణిస్తు విద్యను అభ్యసిస్తున్నారని విద్యాలయాలు ప్రారంభం కానున్న తరుణంలో విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచడం వల్ల చాలామంది విద్యార్థులు విద్యకు దూరం అయ్యే అవకాశం ఉందని,కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల చూపిస్తున్న సవితి తల్లి ప్రేమకు నిదర్శనమని అన్నారు.నిజంగా ఈ ప్రభుత్వానికి విద్యార్థుల అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉంటే ఉచిత బస్సు పాస్ సౌకర్యాన్ని కల్పించి వారి ఉన్నత విద్యకు సహకరించాలని కోరారు.వెంటనే పెంచిన బస్ పాస్ చార్జీలను తగ్గించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తాం అని హెచ్చరించారు.

# పూజారుల అతిథి గృహ సముదాయ భవనంను ప్రారంభించిన మంత్రి సీతక్క

:ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలంలోని మేడారం లో ఒక కోటి 98 లక్షల తో నిర్మించినశ్రీ సమ్మక్క సారలమ్మ జాతర మేడారంపూజారుల అతిథి గృహ సముదాయ భవనం ను గురువారం రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి ప్రారంభించారు అనంతరం మంత్రి సీతక్క శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఈ ఓ మేడారం యం. వీరస్వామి, ఓ ఎస్ డి రవీందర్, పూజారుల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు, పరిశీలకులు ఎన్ కవిత, పూజార్లు, మునీందర్, మహేశ్,నితిన్,కిష్టయ్య,కాకా వెంకటేశ్వర్లు,కాకా కిరణ్, కాక సారయ్య, దెబ్బకట్ల గోవర్ధన్, బోజా రావు, క్రాంతి సూపర్డెంట్ మరియు దేవస్థాన సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తుపాకితో బెదిరించి ఐదు లక్షలతో ఉడయించిన దుండగులు

:కుత్బుల్లాపూర్ పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొంపల్లిలోకిరాణా కొట్టు మూసివేసి ఇంటికి వెళ్లే క్రమంలో తుపాకీ తో బెదిరించి డబ్బు తీసుకుని పారిపోయిన ఘటన చోటుచేసుకుంది.బాధితుడు సాయి బాబా(50) తెలిపిన వివరాల ప్రకారం గత రాత్రి 10 గంటల మయంలో కిరాణా షాపు మూసి ఇంటికి వెళు _న్న క్రమంలో ఇద్దరు బైక్ పై వచ్చి తుపాకీ తో బెదిరించి తన వద్ద ఉన్న 5లక్షల రూపాయల బ్యాగును లాక్కొని పారిపోయినట్లు పోలిసులకు ఫిర్యాదు చేశాడు బాధితుడు.కేసు నమోదు చేసుకున్న పేట్ బషీరాబాద్ పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# క్రీడా,యువజన,మత్స్య,పశుసంవర్ధక , డెయిరీ శాఖల కేటాయింపు పై హర్షం

### ధన్యవాదాలు తెలిపిన మక్తల్ కాంగ్రెస్ నేతలు

:ఇటీవలే తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన డాక్టర్ వాకిటి శ్రీహరి ముదిరాజ్ కి తెలంగాణ రాష్ట్ర క్రీడా, యువజన , మత్స్య పశుసంవర్ధక డైరీ శాఖలో కేటాయించడంపై మక్తల్ కాంగ్రెస్ నేతలుధన్యవాదాలుతెలిపారు.కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ,ఎఐసిసిఅధ్యక్షుడుమల్లికార్జున ఖర్గే, కేసి వేణుగోపాల్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి ,కోమటిరెడ్డి ఇతరమంత్రులు ,సహకరించిన కాంగ్రెస్ నాయకులు ,ప్రతిఒక్కరికి పేరుపేరునాధన్యవాదాలు తెలిపారు.దాదాపు 30 ఏళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీ నే నమ్ముకొని ఉన్న వాకిటి శ్రీహరి లాంటి సామాన్య వ్యక్తికిమంత్రిపదవిఇచ్చిఅందలమెక్కించిన సంఘటన కేవలం కాంగ్రెస్ పార్టీలోనే జరుగుతుందని, తొలి నుంచి పార్టీని నమ్ముకున్న వ్యక్తులకు పదవులు ఖాయమనే భరోసా.వాకిటి శ్రీహరితో రుజువైందని, ఇలాంటివి ఇతర ఏ పార్టీల్లోనూ సాధ్యం కావని.. రాబోయే రోజుల్లో వాకిటి శ్రీహరికి కేటాయించినశాఖలలోపూర్తిస్థాయిలో అభివృద్ధి సాధించి, అన్ని జిల్లాల్లోనూ ఆయా శాఖల పరంగా ముందంజలో ఉండేలా ఆయనకు అందరూ సహకరించాలని కోరుకుంటూ మీ పట్టణ అధ్యక్షులు అల్కారి రవికుమార్ .

## గవర్నమెంట్ బడిలో చదివి ఉన్న విద్యార్థుల

## తల్లిదండ్రులకు మాత్రమే గవర్నమెంట్ పథకాలు వర్తింపు.

):గ్రామాలలో గవర్నమెంట్ బడిలోనే చదివి ఉన్న తల్లిదండ్రులకు మాత్రమే గవర్నమెంట్ పథకాలకు ఎలిజిబుల్ అని గవర్నమెంట్ జీవో అమలు చేసి ఉంటే బాగుంటుందని గ్రామలలో జనాల అభిప్రాయం. ఒకవేళ ప్రైవేటు పాఠశాలలో చదివించుకుంటున్న పిల్లల తల్లిదండ్రులకు గ్రామాలలో ప్రభుత్వ పథకాలకు ఎలిజిబుల్ కాదు అని గవర్నమెంట్ ఒక జీవో అమలు చేస్తే బాగుంటుంది అని ప్రజల ఆవేదనలు ప్రభుత్వానికి తెలియపరచుకుంటున్నారు. అప్పుడే గ్రామాలలో మార్పు వస్తుంది. అని జనాల అభిప్రాయం. ఎందుకంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఉచితంగా కావాలి చదువు మాత్రం కార్పొరేట్ స్కూల్లో. ప్రభుత్వము సంక్షేమ పథకాలు ప్రజలకు ఇస్తున్నవి. ఉదాహరణగా రైతుబంధు కావచ్చు రైతు రుణమాఫీ కావచ్చు ఉచిత బస్సు ఉచిత కరెంటు ఉచిత సిలిండర్ ఇలా అనేక పథకాలు ప్రజలకు ఉచితంగా కావాలి కానీ. చదువు విషయంలో మాత్రము తన పిల్లలను గవర్నమెంట్ బడిలో ఎందుకు చదివించలేకపోతున్నారు అని. యువత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,జీవన ఉపాధి కొరకు గవర్నమెంట్ పథకాలు కావాలి. తనపిల్లలకు మాత్రం ప్రైవేట్ స్కూలు కార్పొరేట్ స్కూలు కావాలా. ఒక్కసారి ఆలోచన చేయండి గ్రామాలలో గవర్నమెంట్ స్కూల్లను డెవలప్ కావాలి అంటే ఏ విధంగా అవుతాయి చదివిస్తున్న తల్లిదండ్రులు మాత్రం ఆలోచన చేయాలి ఈ విషయం పైన. ఇది ఇలా ఉంటే గవర్నమెంట్ స్కూల్స్ ఏ విధంగా మార్పు జరుగుతాయని ప్రజల.అభిప్రాయం.గ్రామాల లోతల్లిదండ్రులు ప్రభుత్వానికి ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు,

# ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి.

## సంధ్య పి డీ ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి

ఫీజు నియంత్రణ చట్టాన్ని ప్రైవేటు పాఠశాలలో పకడ్బందీగా అమలు చేయాలని అనుమతుల్లేని ప్రైవేటు పాఠశాలలను మూసివేయాలని చెప్పి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత ఆధ్వర్యంలో మండల విద్యాధికారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పిడిఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి సంధ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు నుండి నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుంది.ఇప్పటికీ ప్రభుత్వ విద్యాసంస్థల్లో పేరుకుపోయిన సమస్యలనుపరిష్కరించలేదు, ప్రభుత్వం మౌలిక వసతులు కల్పనకు కృషి చేయలేదు. అలాగే కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో యాజమాన్యాలు ముందస్తు అడ్మిషన్లు చేస్తూ విచ్చలవిడిగా పాఠశాలలను నెలకొల్పుతూ అధిక ఫీజులను వసూలు చేస్తున్నారు. విద్యాహక్కు చట్టం అమలుకు నోచుకోవడం లేదు.ఏ ఒక్క పాఠశాలల్లో కూడా చట్టం ప్రకారం పేద విద్యార్థులకు 25% ఉచిత అడ్మిషన్లు ఇవ్వడం లేదు.కనీసం విద్యాశాఖకు మంత్రిని కూడా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. ఒకపక్క కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు నియంత్రణ కొరకు ఈ ఏడాదే ఫీజు నియంత్రణ చట్టం అమలు చేస్తామని ప్రకటించి మరోపక్క యాజమాన్యాలు ముందుస్తు ఫీజులు వసూలు చేస్తున్నప్పటికిని ఇంకా కాలయాపన చేస్తున్న పరిస్థితి ఉన్నది.కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలు పరిష్కరించి అనుమతులు లేని ప్రైవేటు పాఠశాలలను మూసివేయాలని ప్రభుత్వంన్ని డిమాండ్ చేస్తున్నాం.లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో పిడిఎసు జిల్లా నాయకులు అజయ్, ఆకాష్, శ్రీను పవన్ తదితరులు, పాల్గొన్నారు.

# బాల కార్మికుల ప్రపంచ దినోత్సవ.

## నేటి బాలలే రేపటి పౌరులు.

## భావితరాలకు బాలలే మొట్టమొదటి మెట్టు

:బాల కార్మికుల ప్రపంచ దినోత్సవ సందర్భంగా పిల్లలు ఉండవలసినది పనిలో కాదు .బడిలో అనంతరం బడి పిల్లలు భారమైన శ్రమకు బలైపోతున్న బాల బాలికలు వారి చేత పలకా బలపం. పట్టిస్తే ఓ మహాత్మా గాంధీ. మదర్ తెరిసాలు. సచిన్ టెండుల్కర్. రవీంద్రనాథ్ ఠాగూర్. ఇలా ఎందరెందరో రకరకాల వారి టాలెంట్ సామర్థ్యంతో దేశ అభివృద్ధికి తోడ్పడే విధంగా ఎదుగుతారు, అలా చదవనివ్వకుండా తల్లిదండ్రులు వారి స్వార్థ ప్రయోజనాల కొరకు కుటుంబం బరువు కొరకు పిల్లలను పనిలోకి పంపుతున్నారు సమాజం, నేటి బాలలే రేపటి పౌరులు అని గొప్పగా మాట్లాడుకుంటాము కదా.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com